# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 10

శనివారం , 8 జూన్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## రామోజీరావు అస్తమయం



**హైదరాబాద్:** ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు గుండె సంబంధిత సమస్యలతో హైదరాబాద్‌లోని ఓ ఆసు పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నెల 5న ఆయనకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవ డంతో ఆసుపత్రిలో చేర్చారు. పరీక్షించిన వైద్యులు స్టెంట్ అమర్చారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన శనివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు.

# ఎన్డీయే అత్యంత బలమైన కూటమి

- సమష్టిగానే నిర్ణయాలు.. కలిసికట్టుగా ముందుకెళ్తాం
- 100 సీట్లయినా కాంగ్రెస్‌కు రాలేదు
- దక్షిణాదిలోనూ కమలానికి ఆదరణ
- ఎన్డీయే పక్షాల ఎంపీలు, నేతల సమావేశంలో మోదీ



**దిల్లీ:** కేంద్రంలో మరోసారి కొలువుదీర బోతున్న ఎన్డీయే సర్కారు అన్ని నిర్ణయాలనూ సమష్టిగా తీసుకుంటుందని, అదే తమ లక్ష్యమని ప్రధాని నరేంద్రమోదీ ఉద్ఘాటించారు. ఏకాభిప్రాయం కోసం తాను పాటుపడతానని, అధికారాన్ని పొందడానికి కాకుండా 'దేశమే ముందు' అనే సూత్రానికి కట్టుబడిన సహజసిద్ధ కూటమి తమదని తెలిపారు. ప్రభుత్వ ఏర్పాటుకు మెజారిటీ అవసరమని, దేశాన్ని నడపించడానికి మాత్రం ఏకాభిప్రాయం ఉండాలని అన్నారు. అన్ని మతాలనూ సమానంగా చూడాలనేది తమ సిద్ధాంతమని వివరించారు. పాత పార్లమెంటు భవనంలోని సెంట్రల్ హాల్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో- కూటమి లోక్‌సభా పక్షనేతగా ఏకగ్రీవంగా ఎన్నికైన తర్వాత ఆయన.. భాగస్వామ్య పక్షాల నేతలు, నూతన ఎంపీలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజాస్వామ్యంపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని దెబ్బ కొట్టేందుకు విపక్షం ప్రయత్నిస్తోందని, ఎన్డీయే కూటమే విజయం సాధించినా దానిని ఓటమిగా చూపాలనుకుంటోందని ఆయన విమర్శించారు. భాగస్వామ్య పక్షాలు, గణాంకాల పరంగా ఏవిధంగా చూసినా ఎన్డీయే అత్యంత బలమైన కూటమి అని పేర్కొన్నారు. మిత్రపక్షాలకు కృతజ్ఞతలు తెలిపారు. కొత్త సర్కారు ఎలా ఉండబోతోంది, తన దార్శనికత ఏమిటనేది వివరించారు. భాజపా లోక్‌సభాపక్ష నేతగా, భాజపా పార్లమెంటరీ పార్టీ నేతగా కూడా ఆయన ఎన్నికయ్యారు. సమావేశం తర్వాత నేతలంతా రాష్ట్రపతిని కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరుతూ లేఖ సమర్పించారు. దానిని పరిగణనలోకి తీసుకున్న రాష్ట్రపతి.. నూతన ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించారు. ఆదివారం సాయంత్రం మోదీ ప్రమాణం చేస్తారు.

### ఫలితాల తర్వాత నోరు మూసేశారు

ఈవీఎంల విశ్వసనీయతను, ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించినవారు ఈవీఎంలకు శవయాత్ర నిర్వహిస్తారని తాను భావించానని, ఈ నెల నాలుగో తేదీ తర్వాత వారంతా నోరు మూశారని, ఇదే ప్రజాస్వామ్య బలమని మోదీ అన్నారు. ఈవీఎంలు, ఈసీపై అనుమానాలు వ్యక్తం చేసినవారు ఒకవేళ ఎన్నికల ఫలితాలు తమకు తగ్గట్టు రాకపోతే దేశమంతటా మంటలు రేకెత్తించాలని చూశారని ఆరోపించారు. ఇకనైనా కనీసం ఐదేళ్లపాటు ఈవీఎంలపై ప్రశ్నలు లేవనెత్తబోరని ఆశిస్తున్నట్లు చెప్పారు. యూపీఐ, ఆధార్ వంటి సాంకేతిక పురోగతిని ప్రశ్నించినప్పుడే ఇండియా కూటమివారు మునుపటి శతాబ్దానికి చెందిన వారని అర్థమైందని ఎద్దేవా చేశారు. రాబోయే పదేళ్లలో సుపరిపాలన, అభివృద్ధి, నాణ్యమైన జీవితం అనే అంశాలపై ప్రధానంగా దృష్టి సారిస్తామని చెప్పారు. "కాంగ్రెస్ చాలా వేగంగా పతనమవుతోంది. పదేళ్ల తర్వాత కూడా ఆ పార్టీ గుణపాఠాలు నేర్చుకోలేదు. కాంగ్రెస్ హయాంలో వారి సొంత ప్రధానినే అవమానించారు. గత మూడు ఎన్నికల్లో వారికొచ్చిన స్థానాలు.. ఈ ఒక్క ఎన్నికల్లో మేం సాధించిన సీట్ల కంటే తక్కువే. ఈసారి 100 స్థానాల మార్కునైనా ఆ పార్టీ చేరుకోలేదు" అని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. తమ పదేళ్ల పాలన కేవలం ట్రైలర్ మాత్రమేనన్నారు.

### బాబుతో చరిత్రాత్మక విజయం సాధించాం

"దక్షిణాది ప్రజలు ఎన్డీయేను ఆదరించారు. అక్కడ సరికొత్త రాజకీయాల పునాదిని మనం బలోపేతం చేసుకున్నాం. ఏపీ ప్రజలు కూటమికి పెద్ద ఎత్తున మద్దతిచ్చారు. చంద్రబాబుతో కలిసి చరిత్రాత్మక విజయాన్ని సొంతం చేసుకున్నాం. ఏపీలో ఇంత భారీ విజయం ప్రజల ఆకాంక్షలను అద్దం పట్టింది. తమిళనాడులో సీట్లు గెలవలేకపోయినా ఓట్లు పెరిగాయి. మనకు భవిష్యత్తు ఉందనే స్పష్టమైన సందేశాన్ని అవి చాటాయి. కేరళలో విజయావకాశాలు లేకపోయినా మన కార్యకర్తలు వెనక్కి తగ్గలేదు. అక్కడ చాలామంది బలిదానాలు చేశారు. వారి సంఖ్య జమ్మూ-కశ్మీర్‌లో ప్రాణాలు కోల్పోయినవారికంటే - 2వ పేజీలో

## మల్లన్న గెలుపు

### పట్టభద్రుల ఎమ్మెల్సీ 'హస్త'గతం



**నల్గొండ:** వరంగల్- ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థి చింతపండు నవీన్‌కుమార్ (తీన్మార్ మల్లన్న) విజయం సాధించారు. ఎలిమినేషన్ ప్రక్రియలో భాగంగా భాజపా బలపరిచిన అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డికి వచ్చిన రెండో ప్రాధాన్య ఓట్ల లెక్కింపు ముగిసిన అనంతరం.. భారాస మద్దతిచ్చిన రాకేశ్‌రెడ్డి కంటే మల్లన్న 14 వేలకు పైగా ఓట్లతో ముందంజలో ఉండటంతో ఆయన గెలిచారు. శుక్రవారం అర్ధరాత్రి దాటాక రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన ఆయనకు గెలుపు ధ్రువీకరణ పత్రం అందించారు. మెజార్టీ పూర్తి వివరాలు శనివారం తెలియనున్నాయి.గత నాలుగుసార్లు భారాస అభ్యర్థులు విజయం సాధించిన ఈ స్థానంలో తాజాగా కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి గెలుపొందారు. బుధవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఓట్ల లెక్కింపు సుదీర్ఘంగా శుక్రవారం అర్ధరాత్రి వరకు కొనసాగింది. మూడు రోజుల పాటు ఉత్కంఠగా సాగిన ఈ ప్రక్రియలో - 2వ పేజీలో

## 21 వరకు కవిత జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు



**న్యూఢిల్లీ:** ఢిల్లీ మద్యం విధానం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జ్యుడీషియల్ కస్టడీని ఈనెల 21 వరకు ప్రత్యేక కోర్టు పొడిగించింది. కస్టడీ ముగియడంతో కవితను వర్చువల్‌గా ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు. కవిత కస్టడీ పొడిగించాలన్న సీబీఐ వాదనతో న్యాయమూర్తి ఏకీభవించారు. తదుపరి విచారణను ఈ నెల 21కు వాయిదా వేశారు. మరోవైపు, ఈ కేసులో కవిత పాత్రపై దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జిషీటును పరిగణనలోకి తీసుకోవాలని సీబీఐ కోరింది. దీనిపై జులై 6న విచారణ చేపడతామని న్యాయమూర్తి పేర్కొన్నారు.


## బ్యారేజీలకు మరమ్మతులు

- వానాకాలం పంటలకు కాళేశ్వరం నీళ్లు
- వేగంగా మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలకు తాత్కాలిక మరమ్మతులు: మంత్రి ఉత్తమ్
- ఎన్డీఎస్ఏ సూచనలకు అనుగుణంగా పంటలకు నీరిచ్చేందుకు ప్రయత్నాలు
- ఎట్టి పరిస్థితుల్లో మేడిగడ్డ గేట్లు దించేది లేదు..
- అందుకే బ్యారేజీలను సందర్శించాం
- ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసినవారికి శిక్ష తప్పదు
- బ్యారేజీలు, మరమ్మతు పనులను పరిశీలించిన మంత్రి..
- అధికారులు, ఏజెన్సీతో సమీక్ష



**వరంగల్/మంథని:** కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి వానాకాలం సీజన్‌లో పంటలకు సాగునీరు అందించేలా చర్యలు చేపడుతున్నామని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) సూచనలు, సిఫార్సుల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీలకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టామని తెలిపారు. వానాకాలం ఊపందుకునేలోగా ఈ పనులు పూర్తి కావాలని అధికారులను ఆదేశించామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను, మరమ్మతు పనులను శుక్రవారం మంత్రి ఉత్తమ్ పరిశీలించారు. హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా బయలుదేరిన మంత్రి.. తొలుత సుందిళ్ల వద్ద ఉన్న పార్వతి బ్యారేజీని సందర్శించారు. తర్వాత - 2వ పేజీలో

## టీచర్ల బదిలీలు, పదోన్నతులు




- రంగారెడ్డి మినహా నేటి నుంచి ప్రక్రియ మొదలు..
- షెడ్యూల్ విడుదల
- మొత్తం 18,495 మందికి ప్రమోషన్లు

**హైదరాబాద్:** రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ మొదలైంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను పాఠశాల విద్య కమిషనర్ ఎ.దేవసేన శుక్రవారం విడుదల చేశారు. రంగారెడ్డి మినహా మిగతా జిల్లాలకు సంబంధించి శనివారం నుంచి మొదలయ్యే పదోన్నతులు, బదిలీల ప్రక్రియ ఈ నెల 30వ తేదీతో ముగుస్తుంది. వివిధ కేటగిరీలకు చెందిన మొత్తం 18,495 మంది టీచర్లకు పదోన్నతులు లభించనున్నాయి. రంగారెడ్డి జిల్లాలో మినహా మిగతాచోట్ల కోర్టు కేసులు పరిష్కారం కావడంతో అన్ని స్థాయిల ప్రమోషన్లను ఏకకాలంలో చేపడుతున్నారు. వాస్తవానికి టీచర్ల పదోన్నతులు, బదిలీల ప్రక్రియను 2023 ఫిబ్రవరిలోనే మొదలుపెట్టారు. కానీ నోటిఫికేషన్ ఇచ్చిన వెంటనే నాన్ స్పౌజ్‌లు కోర్టును ఆశ్రయించారు. దీంతో ఆగస్టులో కోర్టు బదిలీలు, పదోన్నతులపై స్టే ఇచ్చింది.తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కోర్టుకు వెళ్ళడంతో స్టే ఎత్తివేసింది. దీంతో సెప్టెంబర్‌లో షెడ్యూల్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో మల్టీజోన్-1లో హెచ్ఎంల - 2వ పేజీలో

## రాష్ట్రంలో పెట్టుబడులకు డెల్టా ఎయిర్‌లైన్స్ ఆసక్తి


- మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి
- హైదరాబాద్ నుంచి అట్లాంటాకు విమానం నడపాలన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- కోకోకోలా గ్రూప్ డైరెక్టర్‌తో మంత్రుల భేటీ



**హైదరాబాద్:** రాష్ట్రంలో పెట్టుబడులకు డెల్టా ఎయిర్ లైన్స్ సంస్థ ఆసక్తితో ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు తెలిపారు. శుక్రవారం అట్లాంటాలోని డెల్టా ఎయిర్‌లైన్స్ కార్యాలయంలో ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ అండ్ సీటీఓ నారాయణన్ కృష్ణకుమార్‌తో తెలంగాణ మంత్రుల బృందం సమావేశమైంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సౌకర్యాలు కల్పిస్తుందని శ్రీధర్‌బాబు ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులకు వివరించారు. ఏవియేషన్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారిందని చెప్పారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు సుముఖంగా ఉన్నట్లు డెల్టా టీమ్ తెలిపిందని శ్రీధర్‌బాబు వెల్లడించారు. ఇలావుండగా శ్రీధర్‌బాబుతో పాటు పర్యటనలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి - 2వ పేజీలో

## హ్యాకింగ్‌కు గురైన తెలంగాణ పోలీస్ టీఎస్ కాప్ యాప్

- కీలక సమాచారం సైబర్ నేరగాళ్ల చేతికి?
- ఇంతకుముందే హ్యాక్ అయిన హాక్ ఐ మొబైల్ యాప్
- అందులోని సమాచారాన్ని సైబర్ నేరగాళ్లు
- అమ్మకానికి పెట్టినట్టు చర్చ
- వరుస సైబర్ దాడులతో అప్రమత్తమైన పోలీస్ శాఖ



**హైదరాబాద్:** వారం రోజుల వ్యవధిలో తెలంగాణ పోలీసు శాఖకు చెందిన రెండు కీలక యాప్‌లు హ్యాకింగ్‌కు గురవడం కలకలం సృష్టిస్తోంది. సైబర్ నేరగాళ్లు తెలంగాణ పోలీస్‌కు చెందిన హాక్ ఐ యాప్‌తోపాటు పోలీస్ అంతర్గత విధుల్లో అత్యంత కీలకమైన టీఎస్‌కాప్ యాప్‌ను సైతం హ్యాక్ చేశారు. వీటి నుంచి హ్యాకర్లు పోలీస్ శాఖకు సంబంధించిన కీలక డేటాను, ఫొటోలను చేజిక్కించుకుని.. డార్క్ వెబ్‌లో అమ్మకానికి పెట్టినట్టు విశ్వసనీయంగా తెలిసింది. సైబర్ నేరగాళ్లకు సంబంధించిన కేసులను పరిష్కరించే పోలీసులు తమ సొంత యాప్‌లు హ్యాక్ గురైన విషయాన్ని గుర్తించడంలో మాత్రం ఆలస్యం జరిగింది. హాక్ ఐ యాప్ హ్యాకింగ్ గురైన తర్వాత వారం రోజులకు టీఎస్‌కాప్ యాప్ హ్యాక్ అయిందని.. రెండింటి హ్యాకింగ్ ఒకే హ్యాకర్ కారణమై ఉంటారని అనుమానిస్తున్నారు. హాక్ ఐ యాప్ హ్యాకింగ్‌కు గురవడంపై సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు ఇప్పటికే ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. పోలీస్‌శాఖకు సంబంధించిన కీలక యాప్‌ల హ్యాకింగ్ నిజమేనని.. రెండింటిని హ్యాక్ చేసింది ఒకరేనా, వేర్వేరు వ్యక్తులా అన్నది తేల్చాల్సి ఉందని టీఎస్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.

### కీలక వ్యవహారాలన్నీ అందులోనే..

తెలంగాణ పోలీసుల రోజువారీ విధుల్లో టీఎస్‌కాప్ యాప్‌ది ప్రధాన భూమిక. 2018లో ప్రారంభించిన - 2వ పేజీలో

## ఆదాయాన్ని పెంచండి!

### ఆ మార్గాలపై దృష్టి పెట్టండి.. కీలక శాఖలకు డిప్యూటీ సీఎం ఆదేశం

**హైదరాబాద్:** రాష్ట్ర ఖజానాకు ఆదాయం సమకూర్చే శాఖల ఉన్నతాధికారులు, ఆదాయం పెంచే మార్గాలపై దృష్టి కేంద్రీకరించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. ఆర్థిక, రెవెన్యూ, ఎక్సైజ్, రవాణా, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, భూగర్భ గనులు తదితర శాఖలు ఈ అంశంపై ఫోకస్ పెట్టాలని స్పష్టం చేశారు. శుక్రవారం సచివాయంలో ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లతో కలిసి వివిధ విభాగాల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ అంచనాలకు అనుగుణంగా మొదటి రెండు నెలలు కనబరిచిన పనితీరును సమీక్షించిన తరువాత ఆయా శాఖల్లో పనితీరు - 2వ పేజీలో

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 8 జూన్, 2024

# నాంపల్లి కోర్టుకు హాజరైన దీపాదాస్ మున్షీ



**హైదరాబాద్:** భాజపా నేత ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్‌పై కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ క్రిమినల్ పరువునష్టం దావావేశారు. శుక్రవారం ఆమె నాంపల్లి కోర్టుకు హాజరై స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. తన ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ప్రభాకర్ మాట్లాడారని, ఆయన నుంచి రూ.10 కోట్లు ఇప్పించాలని కోర్టును కోరారు. సుమారు 40 నిమిషాల పాటు స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. తదుపరి విచారణను ఈనెల 24కి కోర్టు వాయిదా వేసింది. 'కాంగ్రెస్ నేతలకు పదవులు, ఎన్నికల్లో టికెట్లు ఇప్పించేందుకు ఏఐసీసీ ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ బెంజికార్లు బహుమతిగా తీసుకున్నారని భాజపా నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ అంటేనే అవినీతి, అక్రమాలు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు' అని దీపాదాస్ పిటిషన్‌లో పేర్కొన్నారు. తన పేరును ప్రస్తావిస్తూ ప్రభాకర్ ఆరోపణలు చేశారంటూ ఆధారాలు, వీడియోక్లిప్‌లు ఉన్నాయని పేర్కొన్నారు. తదుపరి విచారణలో మరిన్ని ఆధారాలు సమర్పిస్తామని ఆమె తరఫు వాదించిన సీనియర్ న్యాయవాది జంధ్యాల రవిశంకర్ కోర్టుకు తెలిపారు. ఆమెకు మద్దతుగా కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, కార్యకర్తలు కోర్టుకు వచ్చారు.

**రాధాకిషన్‌రావుకు బెయిల్...:** ఫోన్‌ట్యాపింగ్ కేసులో అరెస్టై చంచల్‌గూడ జైలులో ఉన్న మాజీ డీసీపీ రాధాకిషన్‌రావుకు శుక్రవారం మధ్యంతర బెయిల్ మంజూరైంది. ఆయన తల్లి దశదినకర్మ, తదితర కార్యక్రమాల్లో పాల్గొనేందుకు నాంపల్లి కోర్టు ఈ నెల 10 నుంచి 14 వరకు ఎస్కార్ట్ బెయిల్ ఇచ్చింది. రాధాకిషన్‌రావు తల్లి పొట్లపల్లి సరోజినిదేవి (98) మరణించారు. ఇదే కేసులో నిందితులైన తిరుపతన్న, భుజంగరావు తమకు బెయిల్ మంజూరు చేయాలని శుక్రవారం నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలుచేశారు. కస్టడీ గడువు పూర్తై జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉండి రెండు నెలలు అయ్యిందని..బెయిల్ మంజూరు చేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. కేసు విచారణ దశలో ఉందని, బెయిల్ మంజూరు చేయొద్దని పోలీసులు కోర్టుకు విన్నవించారు. న్యాయస్థానం తదుపరి విచారణను ఈ నెల 11కి వాయిదా వేసింది.

# టీచర్ల బదిలీలు, పదోన్నతులు

మొదటి పేజీ తరువాయి

స్థాయిలో బదిలీలు, పదోన్నతులు చేపట్టారు. హెచ్ఎంలు (గ్రేడ్-2) 1,788 మందికి, స్కూల్ అసిస్టెంట్లు, సమాన కేడర్‌కు చెందిన 10,684 మందికి పదోన్నతులు కల్పించారు. ఈ సమయంలోనే జోన్ వివాదం తలెత్తడంతో జోన్-2లో హెచ్ఎంల పదోన్నతుల ప్రక్రియ ఆగిపోయింది. దీంతో స్కూల్ అసిస్టెంట్లు, ఎస్‌జీటీల పదోన్నతులు చేపట్టాలని భావించారు. కానీ ప్రమోషన్లకు టెట్ అర్హత ఉండాలన్న ఎన్‌సీటీఈ నిబంధనను క్రోడీకరిస్తూ కొంతమంది కోర్టుకు వెళ్లారు. కోర్టు స్టే ఇవ్వడంతో మళ్లీ పదోన్నతుల ప్రక్రియ ఆగిపోయింది. తాజాగా కేసులు పరిష్కారం కావడం, 2010 ఆగస్టు 23 కన్నా ముందు నియామకం జరిగిన టీచర్లకు టెట్ అవసరం లేదని ఎన్‌సీటీఈ స్పష్టత ఇవ్వడంతో బదిలీలు, ప్రమోషన్లకు మార్గం సుగమం అయ్యింది.

# రాష్ట్రంలో పెట్టుబడులకు డెల్టా ఎయిర్‌లైన్స్ ఆసక్తి

మొదటి పేజీ తరువాయి

వెంకట్ రెడ్డి.. హైదరాబాద్ నుంచి అట్లాంటాకు నేరుగా విమానం నడపాలని కృష్ణకుమార్‌ను కోరారు. నేరుగా విమాన సర్వీసులు లేకపోవడం వలన అమెరికాలో విద్యాభ్యాసం కోసం వచ్చే విద్యార్థులు, ఇతర ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కృష్ణకుమార్.. డెల్టా ఎయిర్‌లైన్స్ యాజమాన్యం ఈ దిశగా తక్షణం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

**'కోకో కోలా' సానుకూల స్పందన:** అట్లాంటాలోని కోకో కోలా హెడ్ క్వార్టర్స్‌లో కంపెనీ అంతర్జాతీయ ప్రభుత్వ సంబంధాల విభాగ గ్రూప్ డైరెక్టర్ జోనాథాన్ రీఫ్‌తో కూడా మంత్రులు సమావేశమయ్యారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించారు. దాదాపు గంటన్నర పాటు జరిగిన సమావేశం సందర్భంగా తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు అనువైన పరిస్థితులను విజువల్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రులు వివరించారు. రాష్ట్రంలో ఎక్కడ ప్లాంట్ స్థాపించినా అందుకు ప్రభుత్వం తరఫున సంపూర్ణ సహకారం అందేలా చర్యలు తీసుకుంటామని శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి హామీ ఇచ్చారు. పెట్టుబడులకు తెలంగాణ స్వర్గధామంగా మారిందని, రెండు దశాబ్దాలుగా హైదరాబాద్‌లో అంతర్జాతీయ కంపెనీల పెట్టుబడులు పెరిగాయని వివరించారు. సానుకూలంగా స్పందించిన జోనాథాన్ హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, పెట్టుబడుల శాఖ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి మంత్రులతో ఉన్నారు.

# మల్లన్న గెలుపు

మొదటి పేజీ తరువాయి

తొలి ప్రాధాన్య ఓట్ల లెక్కింపు నుంచి ఎలిమినేషన్ ప్రక్రియ వరకు మల్లన్నకు రాకేశ్‌రెడ్డి గట్టి పోటీ ఇచ్చారు. ఎలిమినేషన్ ప్రక్రియలో రాకేశ్‌రెడ్డి, మల్లన్న కంటే సుమారు 4 వేల వరకు ఎక్కువ ఓట్లు సాధించినా.. అప్పటికే మొదటి ప్రాధాన్యంలో మల్లన్నకు 18 వేల పైచిలుకు ఆధిక్యం దక్కింది. మల్లన్న గెలుపు ఖరారు కావడంతో కాంగ్రెస్ శ్రేణులు, ఆయన అనుచరులు నల్గొండలోని లెక్కింపు కేంద్రం బయట బాణసంచా కాల్చి సంతోషం వ్యక్తం చేశారు.

### 20 వేల ఓట్లలో కానరాని 'రెండో ప్రాధాన్యం'

స్వతంత్ర అభ్యర్థి, నాలుగో స్థానంలో ఓట్లు సాధించిన పాలకూరి అశోక్, భాజపా అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డిలకు కలిపి.. తొలి ప్రాధాన్యం కింద 73,110 ఓట్లు పడగా.. వీటిలో సుమారు 20 వేల బ్యాలెట్ పత్రాల్లో ఆ ఓటర్లు రెండో ప్రాధాన్య ఓట్లు వేయలేదు. దీంతో ఈ ఇద్దరు అభ్యర్థుల రెండో ప్రాధాన్య ఓట్లు తనకే వస్తాయని ధీమాగా ఉన్న రాకేశ్‌రెడ్డి ఆ మేరకు ఓట్లు కోల్పోయి.. ఓటమిని అంగీకరించారు. 'సాంకేతికంగా ఓడినా.. నైతికంగా విజయం నాదే. నియోజకవర్గ పరిధిలో అధికార పార్టీ తరఫున 32 మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు మంత్రులున్నా వారి అభ్యర్థికి గట్టి పోటీ ఇచ్చాను. ఓడినా ప్రజల మధ్యనే ఉంటాను. నాకు ఈ అవకాశం ఇచ్చిన కేసీఆర్‌కు, ఓటేసిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, పట్టభద్రులందరికీ ధన్యవాదాలు' అని రాకేశ్‌రెడ్డి అన్నారు.

### నాలుగో ప్రయత్నంలో మల్లన్న విజయం

తీన్మార్ మల్లన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం ఇది మూడోసారి. ఒకసారి శాసనసభకు కూడా పోటీ చేశారు. తొలిసారి 2015లో పట్టభద్రుల ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా.. అనంతరం 2019లో హుజూర్‌నగర్ శాసనసభ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2021 పట్టభద్రుల ఎన్నికల్లో రెండోసారి పోటీ చేసి రెండో స్థానంలో నిలిచారు. తాజా ఉప ఎన్నికలో అధికార పార్టీ బలపర్చిన అభ్యర్థిగా రంగంలోకి దిగి విజయం సాధించారు. ఆయన స్వగ్రామం యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం మాదాపూర్.

# 'బడిబాట'కు సరికొత్త ఒరవడి

- ప్రభుత్వ పాఠశాలలకు ప్రజలు ఆకర్షితులయ్యేలా ప్రచారం
- తల్లిదండ్రుల్లో మార్పు తెచ్చేలా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశం

**హైదరాబాద్:** రాష్ట్రంలో ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఈసారి సర్కారు సరికొత్త ప్రచారం మొదలు పెట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే ఎన్నివిధాలుగా ప్రయోజనం పొందవచ్చో వివరిస్తోంది. సర్కారు బడుల పట్ల తల్లిదండ్రులు ఆకర్షితులయ్యేలా.. ప్రైవేట్ పాఠశాలలపై మోజును తగ్గించేందుకు విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టింది. ఈ నెల 6వ తేదీన బడిబాట ప్రారంభం కాగా.. గతానికి భిన్నంగా పోస్టర్లు ముద్రించి ప్రచారం చేస్తున్నారు. 'ప్రైవేట్ పాఠశాలల్లో చేరితే రూ.50 వేల నుంచి రూ.లక్షన్నర వరకు ఖర్చవుతుంది.. ఇప్పుడు ఆదాచేసే డబ్బును మీ పిల్లల ఉన్నత చదువులకు పొదుపు చేయండి. మీ డబ్బులు మీ




దగ్గరే.. మీ పిల్లల భవిష్యత్తు మా దగ్గర' అంటూ ప్రచారం చేస్తున్నారు. ఉచిత పుస్తకాలు, ఏకరూప దుస్తులు, ఆరోగ్య పరీక్షలు, ఉదయం రాగి జావ, మధ్యాహ్న భోజనం, రీడింగ్ కార్నర్ల సౌకర్యం, డిజిటల్ తరగతి గదులు తదితర వాటిని పేర్కొంటూ పోస్టర్లు ముద్రించారు.

### ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా

ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా.. ప్రభుత్వ పాఠశాలల పునర్వైభవానికి కృషి చేసేలా ప్రచారం చేపట్టాలని, తల్లిదండ్రుల్లో మార్పు తెచ్చే ప్రయత్నం జరగాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా విద్యాశాఖ అధికారులకు, కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. దాంతో అధికారులు ఈసారి పోస్టర్లు కూడా ముద్రించి సర్కారు బడుల్లో చదివితే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పొందే ప్రయోజనాలను వివరిస్తున్నారు. బాసర ట్రిపుల్‌ఐటీలో సీట్లు పొందడంలో ప్రాధాన్యం ఉంటుందని వివరిస్తున్నారు.

### అమ్మ ఆదర్శ కమిటీలు..

ప్రతి పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. ఇప్పటికే 26,823 పాఠశాలలకు గాను 20,680 చోట్ల ఆ కమిటీలు ఏర్పాటయ్యాయి. వాటి ఆధ్వర్యంలోనే అన్ని పాఠశాలలను కొత్త హంగులతో తీర్చిదిద్దుతున్నారు. 17,729 బడుల్లో అవసరమైన పనులన్నీ ఈ కమిటీలకు అప్పగించారు. తలుపులు, కిటికీలు, బ్లాక్ బోర్డులు, ఎలక్ట్రిక్ స్విచ్ బోర్డులు, ఫ్యాన్లు, మరుగుదొడ్ల తాత్కాలిక మరమ్మతు పనులను వేసవిలోనే మొదలుపెట్టారు. ఈ పనులకు ప్రభుత్వం రూ.667.25 కోట్లు కేటాయించింది. అందులో రూ.147 కోట్లు ఆయా కమిటీలకు అడ్వాన్సుగా చెల్లించింది.

# బ్యారేజీలకు మరమ్మతులు

మొదటి పేజీ తరువాయి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా అన్నారానికి చేరుకున్నారు. అక్కడి సరస్వతి బ్యారేజీ వద్ద మరమ్మతు పనులను పరిశీలించారు. అనంతరం మేడిగడ్డకు చేరుకున్నారు. లక్ష్మి బ్యారేజీ వద్ద దెబ్బతిన్న పియర్లు, మరమ్మతు పనులను చూశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. ఎన్నికల కోడ్ ఉండటంతో ఇన్నిరోజులుగా పనులను ఇంజనీరింగ్ అధికారులే పర్యవేక్షించారని చెప్పారు. ఇకపై మరమ్మతు పనులను వేగవంతం చేసి రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. తాత్కాలిక మరమ్మతు పనులు అన్నారంలో 60శాతం మేర, మేడిగడ్డ వద్ద 80శాతం మేర పూర్తి కావొచ్చాయన్నారు. సుందిళ్లలో నత్తనడకన సాగుతున్న పనుల విషయంలో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశామన్నారు.

### బ్యారేజీల గేట్లన్నీ ఎత్తి ఉంచాల్సిందే..

గత ప్రభుత్వం రూ.94 వేల కోట్ల ఖర్చు చేస్తే.. కేవలం లక్ష ఎకరాల ఆయకట్టు తయారైందని.. అది కూడా ఇప్పుడు కుంగుబాటుకు గురైందని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. "కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీలకు నష్టం వాటిల్లింది. మా ప్రభుత్వం ఏర్పడ్డాక దీనిపై డ్యాం సేఫ్టీ అధికారులను సంప్రదించాం. వారు చంద్రశేఖర్ అయ్యర్ ఆధ్వర్యంలో కమిటీ వేశారు. బ్యారేజీలను పరిశీలించి పలు సూచనలు చేశారు. మూడు బ్యారేజీలను గేట్లు ఎత్తి ఉంచాలని, అలా ఉంచితే బ్యారేజీలకు మరింత నష్టం వాటిల్లదని చెప్పారు. ఎన్డీఎస్ఏ సూచనల మేరకు తాత్కాలిక మరమ్మతులు చేయిస్తున్నాం.." అని తెలిపారు. బ్యారేజీల కుంగుబాటుపై జ్యుడిషియల్ విచారణ కొనసాగుతోందని చెప్పారు. ప్రాజెక్టుపై విజిలెన్స్ విచారణ కూడా జరిగిందని.. ఆ రిపోర్ట్ ప్రకారం మాజీ ఇరిగేషన్ చీఫ్‌ను విధుల నుంచి తప్పించామని వివరించారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసినవారికి శిక్ష తప్పదన్నారు. గత ప్రభుత్వంలో కమీషన్ల కోసం ఆశపడ్డారే తప్ప సీరియస్‌గా ఏ ఒక్క పనీ చేయలేదని ఉత్తమ్ విమర్శించారు.

### తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మిస్తాం

అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మిస్తామని మంత్రి తెలిపారు. తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లి వరకు గతంలోనే డిజైన్ చేసిన డీపీఆర్ ప్రకారం పనులు పూర్తి చేస్తామన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ భూమి సాగులోకి వచ్చే ప్రాజెక్టులను త్వరగా చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణరావు, రాజ్ ఠాకూర్, అడ్లూరి లక్ష్మణ్, ఇంజనీర్లు, అధికారులు ఉన్నారు.

### జియోట్యూబ్‌లతో నీటిని ఆపి, ఎత్తిపోయొచ్చు!

తాత్కాలిక మరమ్మతు పనులు మేడిగడ్డ, అన్నారంలలో వేగంగా నడుస్తున్నాయని, సుందిళ్లలో కాస్త నెమ్మదిగా జరుగుతున్నాయని ఈఎన్సీ అనిల్‌కుమార్ పేర్కొన్నారు. మేడిగడ్డ వద్ద 5 మీటర్లలో ఎత్తులో జియోట్యూబ్‌లు ఏర్పాటు చేస్తే నీటిని ఎత్తిపోయవచ్చన్నారు. అదే అన్నారంలో 11 మీటర్ల ఎత్తులో, సుందిళ్లలో 9 మీటర్ల ఎత్తులో ఆపితే నీటిని లిఫ్ట్ చేయవచ్చన్నారు.

# ఎన్డీయే అత్యంత బలమైన కూటమి

మొదటి పేజీ తరువాయి

ఎక్కువ. తొలిసారి అక్కడి నుంచి మన ప్రతినిధి (సురేశ్ గోపి) లోక్‌సభలో అడుగుపెడుతున్నారు. గత 30 ఏళ్లలో దేశాన్ని మూడుసార్లు ఐదేళ్లు చొప్పున ఎన్డీయే పాలించింది. మరోసారి ఐదేళ్ల పాలనకు ప్రజలకు అవకాశమిచ్చారు. ఎన్డీయే అంటేనే సుపరిపాలన. పేదల సంక్షేమమే మనందరి ప్రథమ కర్తవ్యం. దేశ అభివృద్ధి చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించాం. వికసిత్ భారత్ స్వప్నాన్ని సాకారం చేసి తీరుతాం. ఎన్నికల ముందు పొత్తు పెట్టుకున్న కూటమి ఇంతగా ఎప్పుడూ విజయవంతం కాలేదు" అని మోదీ అన్నారు.

### నా సంతకంతోనూ క్యాబినెట్ జాబితా ప్రచారం చేస్తారు

మంత్రి పదవులు, శాఖల కేటాయింపు గురించి వ్యాప్తిలో ఉన్న వదంతులను విశ్వసించవద్దని ప్రధాని కోరారు. తన సంతకంతోనూ ఒక జాబితాను బయటకు తెచ్చేలా సాంకేతికత అందుబాటులో ఉందన్నారు. ఇలాంటి వదంతులను 'ఇండి' కూటమి కూడా వ్యాప్తిచేసే అవకాశం ఉందన్నారు. మంత్రి పదవులను ఇస్తామని ఎరవేసి కూడా ఎంపీలను కొంతమంది సంప్రదించే అవకాశం ఉందని, ఫోన్‌కాల్స్ వస్తే అవి ఎవరినుంచో ధ్రువీకరించుకోవాలని సూచించారు. భేటీలో తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌లతో పాటు కూటమి పక్షాల నేతలు నీతీశ్‌కుమార్, ఏక్‌నాథ్ శిందే, చిరాగ్ పాస్వాన్, హెచ్.డి.కుమారస్వామి, అజిత్ పవార్, అనుప్రియా పటేల్ తదితరులు పాల్గొన్నారు. భాజపా, తెదేపా, జేడీయూ, శివసేన, లోక్‌జన్‌శక్తి (రాంవిలాస్), ఎన్‌సీపీ, జేడీఎస్, జనసేన, అప్నాదళ్ ఎంపీలు, ఎన్డీయే పార్టీల సీఎంలు, డిప్యూటీ సీఎంలు హాజరయ్యారు.

### ప్రతి క్షణం రాజ్యాంగ పరిరక్షణకే


రాజ్యాంగంలో పొందుపరిచిన పవిత్ర విలువల పరిరక్షణకే తన జీవితంలో ప్రతి క్షణం అంకితమైందని మోదీ 'ఎక్స్'లో పేర్కొన్నారు. పార్లమెంటులో రాజ్యాంగానికి తాను తలవంచి నమస్కరిస్తున్న ఫొటోను దీనికి జతచేశారు. పేద కుటుంబంలో జన్మించినా దేశానికి సేవచేసే భాగ్యం తనలాంటివారికి దక్కిందంటే దానికి రాజ్యాంగమే కారణమని అన్నారు. ఎన్డీయే తనపై ఉంచిన విశ్వాసాన్ని వినమ్రంగా స్వీకరిస్తున్నానని, ఎంపీలకు, భాగస్వాములకు రుణపడి ఉంటానని చెప్పారు.

### ఎన్డీయే అంటే...

ఎన్డీయేకు తనదైన శైలిలో మోదీ వివరణ ఇచ్చారు. ఎన్డీయే అంటే న్యూ (సరికొత్త), డెవలప్డ్ (అభివృద్ధి చెందిన), యాస్పిరేషనల్ (ఆకాంక్షిత) భారతదేశమని పేర్కొన్నారు. పొత్తులు కేవలం లోక్‌సభ ఎన్నికల కోసమే అని ఇప్పటికే విపక్ష ఇండియా కూటమి పార్టీలు చెబుతున్నాయని, అది వారి స్వభావానికి, అధికార దాహానికి నిదర్శనమని చెప్పారు. 'మనం ఓడిపోయామని వారు అంటున్నారు. ఎక్కడ ఓడిపోయాం?.. మనం నిన్న ఉన్నాం, ఈ రోజు ఉన్నాం, రేపూ ఉంటాం. ఏ ప్రమాణాల ప్రకారం చూసినా ఎన్డీయేది ఘనమైన విజయమని ప్రపంచం గుర్తించింది. ఇండియా కూటమి క్రమేపీ మునిగిపోతూ అగాథంలోకి జారిపోతోంది. మన విజయం కోసం పోరాడిన లక్షలమంది కార్యకర్తలకు వందనం' అని పేర్కొన్నారు.

# నేడు, రేపు పలుప్రాంతాల్లో మోస్తరు వర్షాలు

**హైదరాబాద్:** రాష్ట్రంలో రానున్న రెండ్రోజులు పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం రాష్ట్రంలో రుతుపవనాల కదలికలు చురుగ్గా ఉన్నాయని వివరించింది. రానున్న మూడు రోజుల్లో ఇవి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించే పరిస్థితులున్నట్లు వెల్లడించింది. రాయలసీమ, దాని పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమై ఉన్న ఉపరితల ఆవర్తనం శుక్రవారం తెలంగాణ ప్రాంతంలో ఉన్నట్లు వాతావరణ శాఖ నిపుణులు తెలిపారు. రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 1 నుంచి 3 డిగ్రీల సెల్సియస్ తక్కువగా నమోదయ్యాయి. శుక్రవారం



రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో నమోదైన ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే ఆదిలాబాద్‌లో గరిష్ఠంగా 40.3 డిగ్రీల సెల్సియస్, హనుమకొండలో 23.0 డిగ్రీల సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. శనివారం నుంచి గరిష్ట ఉష్ణోగ్రతలు మరింత తగ్గుతాయని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు.

# హ్యాకింగ్‌కు గురైన తెలంగాణ పోలీస్ టీఎస్ కాప్ యాప్

మొదటి పేజీ తరువాయి

ఈ యాప్‌లో పాత నేరస్తుల సమాచారం, క్షేత్రస్థాయిలో నిందితులను గుర్తించేందుకు అవసరమైన ఫేషియల్ రికగ్నిషన్ యాప్, సీసీటీఎన్ఎస్ (క్రైం అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ అండ్ సిస్టమ్స్), రవాణాశాఖ సమాచారం వంటి మొత్తం 54 సర్వీసులు పోలీసులకు క్షేత్రస్థాయి విధుల కోసం అందుబాటులో ఉంటాయి. లక్షలాది మంది నేరస్తుల ఫొటోలు, వేలిముద్రలు, ఇతర వివరాలు, గత కొన్నేళ్లలో నమోదైన నేరాల వివరాలు, రోడ్డు ప్రమాదాలు, ఆయా కేసులలో నిందితులు, బాధితుల ఫోన్ నంబర్లు, దర్యాప్తులో అవసరం మేరకు ఆధార్‌కార్డు, ఇతర ధ్రువపత్రాల వివరాలు, వాహనాల నంబర్లు, సీసీ టీవీ కెమెరాల జియో ట్యాగింగ్ వివరాలు, క్రైం సీన్ ఫొటోలు, వీడియోలు, సాక్షుల స్టేట్‌మెంట్ రికార్డులు, ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వివరాలు ఇలా చాలా సమాచారాన్ని టీఎస్‌కాప్ యాప్ వేదికగా నిర్వహిస్తున్నారు. ఇంత కీలమైన యాప్ హ్యాక అవడంపై పోలీస్‌శాఖలోనూ ఆందోళన వ్యక్తం అవుతోంది.

**ఆన్‌లైన్‌లో డేటా అమ్మకం?:** టీఎస్‌కాప్ యాప్‌లోని యూజర్ డేటాను సైబర్ నేరగాళ్లు ఆన్‌లైన్‌లో విక్రయానికి పెట్టినట్టు ప్రచారం జరుగుతోంది. దీనిపై డేటా భద్రత పరిశోధకుడు శ్రీనివాస్ కోడాలి.. తన డిజిటల్‌దత్తా పేరిట ఉన్న ట్విట్టర్ అకౌంట్‌లో 'టీఎస్‌కాప్ సహా మొత్తం తెలంగాణ కాప్‌ల నెట్‌వర్క్‌ను ఎవరో హ్యాక్ చేశారు. ఈ సాఫ్ట్‌వేర్‌ను రూపొందించిన కంపెనీ.. యాప్‌లో పాస్‌వర్డ్‌లను ప్లెయిన్ టెక్స్ట్‌గా పొందుపర్చడం, యాప్ సీసీటీఎన్ఎస్‌కు కనెక్ట్ అయి ఉండటం వంటివి సులభంగా హ్యాక్ అవడానికి కారణాలై ఉండొచ్చు"అని పేర్కొన్నారు. హ్యాకర్ కొనుగోలు దారులను ప్రలోభపెట్టడానికి ఆన్‌లైన్ ఫోరమ్‌లలో నమూనా డేటాను పోస్ట్ చేశాడని., నేరస్తుల రికార్డులు, తుపాకీ లైసెన్సులు, ఇతర డేటాను కూడా పొందుపర్చాడని తెలిపారు. హ్యాకింగ్ క్రైం ఫోరం అయిన బ్రీచ్ ఫోరమ్స్‌లో పేర్కొన్న ప్రకారం.. టీఎస్‌కాప్, హాక్ ఐ నుంచి లీకైన డేటాలో 2 లక్షల మంది యూజర్ల పేర్లు, ఈ-మెయిల్ ఐడీలు, ఫోన్ నంబర్లు, అడ్రస్‌లు 1,30,000 రికార్డులు, 20 వేల ప్రయాణ వివరాల రికార్డులను డార్క్ వెబ్‌లో అమ్మకానికి పెట్టినట్టు ప్రచారం జరుగుతోంది.

### కీలక విభాగాలు, పోలీస్ అధికారుల వివరాలు కూడా..?

హాక్ ఐ, టీఎస్‌కాప్ యాప్‌లు హ్యాకింగ్‌కు గురవడంతో.. సైబర్ నేరగాళ్ల చేతికి ఏసీబీ, యాంటీ నార్కోటిక్స్ బ్యూరో, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్, సీసీఆర్‌బీ, సీసీఎస్, సీఐడీ, కంట్రోల్ రూమ్‌లు, సీపీ ఆఫీస్‌లు, డీసీఆర్‌బీలు, గ్రేహౌండ్స్, జీఆర్పీ, ఇంటెలిజెన్స్, ఐటీ కమ్యూనికేషన్స్, లా అండ్ ఆర్డర్, ఎస్పీ ఆఫీసులు, ఎస్ఓటీ, స్పెషల్ బ్రాంచ్‌లు, స్పెషల్ యూనిట్లు, టాస్క్‌ఫోర్స్, ట్రాఫిక్, టీజీఎస్పీ ఇలా చాలా విభాగాల సమాచారం చిక్కి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. డేటా భద్రత పరిశోధకుడు శ్రీనివాస్ కోడాలి కూడా.. "అధికారుల పేర్లు, పోలీసు స్టేషన్ అనుబంధాలు, హోదాలు, ఫొటోలతో సహా సమాచారం డార్క్‌వెబ్‌లో అమ్మకానికి పెట్టారు, వందల మంది పోలీసు అధికారుల వివరాలు అందులో ఉన్నాయి"అని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. అత్యుత్తమ టెక్నాలజీ ఉన్న టీఎస్‌కాప్ యాప్‌కు గతంలో నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) నుంచి 'సాధికార పోలీసు విత్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ'విభాగంలో అవార్డు దక్కింది. అలాంటి టీఎస్‌కాప్ యాప్ హ్యాక్ అవడంపై విమర్శలు వస్తున్నాయి. కొందరు సులువుగా ఉండే పాస్‌వర్డ్‌లు పెట్టుకోవడంతో హ్యాకింగ్ సులువైనట్టు ప్రచారం జరుగుతోంది. ఈ డేటా బ్రీచ్‌పై ఇప్పటికే తెలంగాణ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

# ఆదాయాన్ని పెంచండి!

మొదటి పేజీ తరువాయి

మెరుగుపరుచుకోవడానికి యంత్రాంగం సిద్ధం కావాలని సూచించారు. ఎటువంటి లీకేజీలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని పటిష్టపరిచి బడ్జెట్ అంచనాలను అందుకోవాలన్నారు. ఆదాయం పెంచుకునేందుకు వాణిజ్య పన్నుల శాఖలో వేసిన కమిటీ పనితీరును డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ అంశంలో పురోగతిని తరచూ సమావేశాల ద్వారా సమీక్షించుకోవాలని సూచించారు.

**తక్కువ వడ్డీ సంస్థలకు ఆర్టీసీ రుణాలు బదలాయించాలి:** ఆర్టీసీ ప్రస్తుతం వివిధ బ్యాంకులు, సంస్థలకు చెల్లిస్తున్న రుణాల వడ్డీ రేటును సమీక్ష చేసుకొని, తక్కువ వడ్డీ రేటు ఇచ్చే సంస్థలకు రుణాలు బదలాయించాలని, ఆదాయం పెంచుకునే మార్గాలు వెతకాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఇటీవల సింగరేణిలో చేసిన ఈ ప్రయోగం ద్వారా వందల కోట్ల ప్రయోజనం చేకూరిన విషయాన్ని ఆర్టీసీ, రవాణా శాఖ అధికారులకు వివరించారు.

# కార్పోరేట్ విద్యాసంస్థల కబంధహస్థల్లో నలిగిపోతున్న ఇంటర్ బోర్డు!

**ఇంటర్ బోర్డు అక్రమాలకు పుట్టలుగా, అవినీతికి బుట్టలుగా మారింది..!**

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ రెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్..!**




వాయిస్ టుడే న్యూస్, 07 మేడిపల్లి : నారాయణ, శ్రీచైతన్య ఇతర కార్పోరేట్ విద్యాసంస్థలు వివిధ కోర్సుల పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ఇంటర్ విద్యాశాఖాధికారులు. కార్పోరేట్ విద్యాసంస్థల అనుమతులు ఒక దగ్గర తరగతులు మరొక దగ్గర నిర్వహిస్తున్న వైనం, విద్యార్థుల జీవితాలతో చెలగాటం, మార్కులు, ర్యాంకులే వారి లక్ష్యం. కార్పోరేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న దారుణాలను న్యాయస్థానాలు సుమోటాగా తీసుకుని విచారణ జరపాలి .కార్పోరేట్ విద్యాసంస్థల ఫీ "జులుం" పై లేని ప్రభుత్వ కొరడా.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రయివేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రించాలని, ఇంటర్ బోర్డు అనుమతి లేని కళాశాలల జాబితాను బహిర్గతం చేయాలనీ, ప్రభుత్వ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులు భర్తీ చేసి, మౌలిక వసతులు కల్పించాలని, ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విద్యార్థుల నుండి వివిధ కోర్సుల పేర్లతో లక్షల రూపాయలు వసూలు చేస్తున్న కార్పోరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నాంపల్లిలోని ఇంటర్ బోర్డు కార్యాలయం ముట్టడించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రయివేట్, కార్పోరేట్ కళాశాలల ఫీజులు దోపిడీ అరికట్టాలని,అనుమతులు ఒక చోట, తరగతులు మరోచోట నిర్వహిస్తూ.. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాతున్నాయని, విద్యార్థుల సంక్షేమం పట్టించుకోకుండా మార్కులు , ర్యాంకులే వారి లక్ష్యం అని విమర్శించడం జరిగింది. నారాయణ, శ్రీచైతన్య ఇతర కార్పోరేట్ విద్యాసంస్థలు ఆకర్షణీయమైన కోర్సుల పేర్లతో లక్షల రూపాయలు వసూలు చేస్తూ, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్నప్పటికీ, వారిపై కనీసం పర్యవేక్షణ లేకపోవడం,ఇంటర్ నిబంధనలు పాటించకుండా, ఫైర్ సేఫ్టీ, బిల్డింగ్ లకు ఎటువంటి నాణ్యత ప్రమాణాలు లేకుండా, వ్యాపార సముదాయాలు నిర్వహించే వాటిలో తరగతులు నిర్వహిస్తున్నారని, ఏదైనా ప్రమాదం సంభవిస్తే విద్యార్థులను కాపాడలేని పరిస్థితిలో కార్పోరేట్ కళాశాలలు నడుపుతున్నారు. ఇప్పటికైనా ఇంటర్ నిబంధనలు పాటించని కళాశాలలపై చర్యలు తీసుకొని, అనుమతులు లేని కళాశాలల జాబితాను బహిర్గతం చేయాలనీ డిమాండ్ చేయడం జరిగింది. కార్పోరేట్ కళాశాలల్లో జరిగే దారుణాలను న్యాయస్థానాలు సుమోటాగా స్వీకరించి విచారణ చేపట్టాలని కోరడం జరిగింది.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ కళాశాలలో ఉన్న సమస్యలు పరిష్కరించి, ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.అనంతరం విద్యార్థి నాయకులను అరెస్ట్ చేసి బేగంబజార్ పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్లు గ్యార నరేష్, గ్యార క్రాంతి, రఘు రామ్ ,నాగ జ్యోతి, రెహమాన్, నెల్లి సత్య, బరిగెల వెంకటేష్, లెనిన్ రాష్ట్ర నాయకులు మడుపల్లి లక్ష్మణ్ ,శృతి, శివ,వంశీ, చైతన్య , అన్వర్, హరీష్, చిన్న, యూనస్, అరుణ్, వినోద్, సాయి, పార్థసారథి,దత్తురెడ్డి, సన్నీ, శ్రీకాంత్, శివ , తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుదాఘాదానికి గురై పెయింట ర్ మృతి



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (జూన్ 7) : ఓ ఇంటి బయట మొదటి అంతస్తులో పెయింటింగ్ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు విద్యుదాఘాధానికి గురై పెయింటర్ మరణించాడు. ఈ సంఘటన పేట్ అషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మెదక్ జిల్లా మద్దెల వాయి మండల పరిధి హవేలీ ఘన్పూర్ గ్రామానికి చెందిన శ్రీపతి బాగయ్య కుమారుడు శ్రీపతి పరమేష్ (40) చింతల్ లోని పద్మా నగర్ ఫేజ్ -2 లో ఉంటూ పెయింటర్ గా జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో పద్మా నగర్ ఫేజ్ -2 సర్కిల్ సమీపంలో ఓ ఇంటికి పెయింటింగ్ వేసేందుకు కాంట్రాక్ట్ ఒప్పుకొని పనులు చేస్తున్నాడు. సదరు ఇంటి బయట మొదటి అంతస్తులో పెయింటింగ్ పనులు చేస్తుండగా అక్కడ ఉన్న ఓ కిరాణా దుకాణం బోర్డును తీసే క్రమంలో ఆ బోర్డు అదుపుతప్పి పక్కనే ఉన్న విద్యుత్ ఎల్ టీ తీగలపై పడింది. దీంతో విద్యుదాఘాధానికి గురై పరమేష్ కింద పడిపోయాడు. దీనిని గమనించిన ఇంటి యజమాని వెంటనే ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో అతని నోటి నుంచి రక్తస్రావం అయ్యి చనిపోయాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## ఆత్మహత్య చేసుకున్న వడ్డీ వ్యాపారి జగదీష్

**భర్తను కోల్పోయిన భార్య పిల్లలు కన్నీటి పర్యంతం**

కంటోన్మెంట్, జూన్ 7 (వాయిస్ టుడే ప్రతినిధి) రెండు రోజుల తర్వాత కాశికి వెళ్దామని కుటుంబ సభ్యులకు చెప్పిన వ్యక్తి, ఒకరోజు ముందుగానే అనంత లోకాలకు వెళ్లిన ఘటన బోయిన్ పల్లిలో చోటుచేసుకుంది. వివరాలోకెళ్తే బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఫైనాన్స్ వ్యాపారి జగదీష్ అనే వ్యక్తి ఆత్మహత్య కు పాల్పడ్డాడు. ఆత్మహత్యకు పాల్పడ్డ జగదీష్ కు ఆర్థిక లావాదేవీలే కారణంగా పోలీసులు భావిస్తున్నారు. టీ పెట్టు స్నానానికి వెళ్తున్నానని భార్య లావణ్య కు చెప్పి బాత్రూంలో జగదీష్ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. 15 నిమిషాలు అయినా రాకపోయేసరికి భార్య వెళ్లి చూడగా ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు బోయిన్ పల్లి పోలీసులు క్లూస్ టీంతో ఘటన స్థలానికి చేరుకొని మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని డిఐ ఇన్స్పెక్టర్ సర్దార్ నాయక్ తెలిపారు. మృతుడు జగదీష్ కు భార్య లావణ్య తో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తండ్రి మరణంతో అనాధలైన పిల్లలు శోకసంద్రంలో మునిగారు. భార్య పిల్లల రోదన చూసి, బస్తి ప్రజలందరూ కన్నీటి పర్వతమయ్యారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.




## మిస్సింగ్ కేసును గంటల వ్యవధిలో చేదించిన బాలానగర్ పోలీసులు

కూకట్‌పల్లి, జూన్ 7(వాయిస్ టుడే) బాలానగర్ పోలీసుస్టేషన్ పరిధిలో గురువారం రాత్రి 8 గంటల ప్రాంతంలో పదేళ్ళ ఓ బాలుడు మిస్సింగ్ కలకలం రేపింది. సమాచారం అందుకున్న బాలానగర్ సీఐ నవీన్ కుమార్ వెంటనే స్పందించి సిబ్బందిని అప్రమత్తం చేశారు. మిస్సింగ్ కేసును గంటల వ్యవధిలోనే బాలానగర్ పోలీసులు ఛేదించారు. బాలానగర్ సీఐ నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని ఏపీహెచ్ బి కాలనీ నివసితుడు ఎలిమినేటి రాజశేఖర్ రెడ్డి కుమారుడు ఎలిమినేటి కృతిక కళ్యాణ్ రెడ్డి (10), గురువారం సాయంత్రం ఆడుకుంటానని ఇంటి నుంచి వెళ్ళిన పదేళ్ళ బాలుడు కనిపించకుండా పోయాడు. దీంతో బాలుని తల్లిదండ్రులు పోలీసులకు కంప్లైంట్ చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ పుటేజ్ ఆధారంగా గాలింపు చేపట్టారు. సైకిల్ పై గండిమైసమ్మ వైపు వెళ్లినట్లు గ్రహించిన పోలీసులు. కేసును కొద్ది గంటల్లో చేధించి, బాలుని క్షేమంగా తల్లిదండ్రులు అప్పగించారు. బాలుని కుటుంబసభ్యులు క్షేమంగా తమ కొడుకును అప్పగించినందుకు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. మిస్సింగ్ కేసును చాకచక్యంగా ఛేదించిన ఎస్ఐ అశోక్ కుమార్, ఏఎస్ఐ ఆంజనేయులు, క్రైమ్ సిబ్బంది శ్రీనివాస్, విశాల్, కృష్ణ, యాదప్ప లను బాలానగర్ ఏసీపీ అభినందించారు.

# అంచలంచలుగా ఎదిగిన ప్రజా సేవకున్ని నేను..!

**తమ స్వార్థ రాజకీయాల కోసం బంజారా బిడ్డను బలి చేస్తారా?**

**డివిజన్ అభివృద్ధి,ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరాను..!**

**బిఆర్ఎస్ కార్పొరేటర్లపై మండిపడ్డ సుభాష్ నాయక్..!**



వాయిస్ టుడే న్యూస్, జూన్ 07 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అవిశ్వాసం రోజుకో కొత్త మలుపు తిరుగుతుంది.పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,గురువారం ఏర్పాటు మీడియా సమావేశంలో పాల్గొని కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ సుభాష్ నాయక్ అక్రమాస్తులను కాపాడుకునేందుకే కాంగ్రెస్ పార్టీలో చేరాడని,వివిధ రకాలుగా విమర్శించిన నేపథ్యంలో కార్పొరేటర్ సుభాష్ నాయక్ తనపై బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ డివిజన్ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశాడు. ఈ సందర్భంగా సుభాష్ నాయక్ మాట్లాడుతూ మధ్యతరగతి బంజారా కుటుంబంలో పుట్టిన తన కుటుంబానికి 25 సంవత్సరాల రాజకీయ చరిత్ర ఉందని, కృషి, పట్టుదలనే ఆయుధంగా,ప్రజాసేవే లక్ష్యంగా ఆర్.ఎం.పి డాక్టర్ గా మేడిపల్లిలో తన ప్రస్థానాన్ని ప్రారంభించి,వివిధ వ్యాపారాలు తెలంగాణ ఉద్యమంలో సుదీర్ఘకాలం స్వరాష్ట్ర సాధన కోసం కృషిచేసిన ఉద్యమ చరిత్ర ఉందని, మేడిపల్లి ప్రజల ఆశీస్సులతో ఎంపీటీసీగా కార్పొరేటర్ గా విజయం సాధించి ప్రజలకు నిజాయితీగా సేవ చేస్తున్నానని, పరిస్థితుల కనుగుణంగా,డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరానని, అంతే తప్ప ఎవరితో వ్యక్తిగత విభేదాలు లేవని పలుమార్లు సదరు నాయకులకు వివరించానని, కానీ కొందరు బి ఆర్ ఎస్ కార్పొరేటర్లు నన్ను వ్యక్తిగతం గా విమర్శించడం మంచిది కాదని,తమ సొంత రాజకీయ ప్రయోజనాల కోసం దళిత గిరిజన బిడ్డలను పావులుగా వాడుకుంటున్నారని సుభాష్ నాయక్ విమర్శించాడు.బి ఆర్ ఎస్ కార్పొరేటర్లు మధుసూదన్ రెడ్డి హరి శంకర్ రెడ్డి, లేతకుల రఘుపతి రెడ్డి, నాపై చేసిన ఆరోపణలను నిరూపిస్తే నేను దేనికైనా సిద్ధమని, నా ఆస్తుల పూర్తి వివరాలు మీడియా ముందు సమర్పించడానికి సిద్ధంగా ఉన్నానని, తమ స్వలాభం కోసం ఎదుటి వ్యక్తులపై చేయడం మంచిది కాదని, కార్పొరేటర్లపై సుభాష్ నాయక్ మండిపడ్డారు.

**మేయర్ జక్క వెంకట్ రెడ్డి సోదర సమానుడు..**

మేడిపల్లి లో తెలంగాణ ఉద్యమాన్ని నడిపించిన చరిత్ర తమదని, కార్పొరేషన్ ఎన్నికలలో మేయర్ జక్క వెంకట్ రెడ్డికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తూ నాలుగున్నర సంవత్సరాలు కష్టనష్టాలలో తనతో ఉన్నానని, గతంలో నవరత్నాల పేరుతో మేయర్ పై అనేక అబండాలు వేసి కుట్రలు చేసినప్పుడు సైతం మేయర్ విన్నంటే అండగా ఉన్నానని, నేటికీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అంటే అభిమానం,సోదర భావం అలాగే ఉందని, ఆయనతో ఎలాంటి వ్యక్తిగత విభేదాలు తనకు లేవని, కొందరు వ్యక్తుల చెప్పుడు మాటలతో స్వార్థ రాజకీయాల కోసం మాత్రమే నన్ను పావుగా వాడుకుంటున్నారని కార్పొరేటర్ సుభాష్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.



## తీన్మార్ మల్లన్నకు రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

**ముఖ్యమంత్రికి మున్నూరుకాపు ఐక్య పోరాట సమితి విజ్ఞప్తి**

మున్నూరుకాపు ముద్దుబిడ్డ, సీనియర్ జర్నలిస్ట్, తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్, నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీగా ఘన విజయం సాధించడం పట్ల మున్నూరుకాపు ఐక్య పోరాట సమితి, అధ్యక్షులు కొండూరు వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబిసి విభాగము ఉపాధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కట్టెల సుభాష్ ఉపాధ్యక్షులు, 1969 తెలంగాణ ఉద్యమకారుడు, పుంజాల దత్తుమూర్తి హర్షం ప్రకటించారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బీసీ నాయకుడు తీన్మార్ మల్లన్నకు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.




## పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

**బక్రీద్ దృష్ట్యా శాంతి సమావేశం నిర్వహించిన సూరారం పోలీసులు**

**నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు**

**ఊరేగింపులకు అనుమతులు తప్పనిసరి**

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (జూన్ 7) : ప్రజలంతా పండుగలను శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని, రానున్న బక్రీద్ పండుగను దృష్టిలో పెట్టుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా జరుపుకోవాలని సూరారం ఇన్స్ పెక్టర్ ఏ. వెంకటేశం సూచించారు. సూరారం పోలీస్ స్టేషన్ లో వివిధ మతాలకు చెందిన వారితో ఆయన, ఎస్సై వెంకటేష్ తో కలిసి శాంతి సమావేశాన్ని (పీస్ కమిటీ మీటింగ్) శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి పండుగను స్నేహపూర్వక వాతావరణంలో జరుపుకోవాలని, ఇతరులను ఇబ్బంది పెట్టే విధంగా కానీ, ఇతర మతాలను కించపరిచే విధంగా కానీ ప్రవర్తించకూడదన్నారు. పెద్ద శబ్దాలతో మైకులు సౌండ్ బాక్సులు పెట్టకూడదని తెలిపారు. ర్యాలీలు, ఊరేగింపులు చేయాలనుకునేవారు పోలీసుల నుంచి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. పండుగల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మత పెద్దలు, కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాల సభ్యులు ప్రజలను చైతన్యపరచాలన్నారు. ఎటువంటి సమస్యలు తలెత్తిన తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరం ఉన్నవారు ముందుగానే సమాచారం అందిస్తే బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఏవైన చిన్న చిన్న గొడవలు జరిగితే వాటిని భూతద్దంలో చూడకుండా సామరస్యంగా అక్కడికక్కడే పరిష్కరించుకోవాలని తెలిపారు. చట్ట పరిధిలో చట్టానికి లోబడి ప్రతి ఒక్కరు మసులుకోవాలని సిఐ సూచించారు.



## శ్రీరంగగిరిపై రంగనాథస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- శ్రీరంగగిరిపై రంగనాథస్వామి నవమ వార్షిక బ్రహ్మోత్సవాలలో రెండవ రోజు ఉదయం సుప్రభాత సేవతో నేటి ఉత్సవ కార్యక్రమం మొదలైంది.ఉదయం ప్రభాత ఆరాధన అనంతరం తిరుప్పావై, ప్రాబోదకి ఆరగింపు జరిగాయి. ఈ రోజు ధ్వజారోహణం,ఈ కార్యక్రమానికి ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్లు ప్రభుదాస్,పి.దేవేందర్ రెడ్డి ఇతర స్థానిక నాయకులెందరో స్వామివారి సేవా కైంకర్యంలో పాల్గొన్నారు.ప్రాబోదకి అనంతరం ద్వార తోరణ ధ్వజకుంభారాధన, చతుస్థానార్చన అనంతరం అగ్ని ప్రతిష్ఠ, మూలమంత్రహవనం జరిగాయి.10-30కు వైనతేయ ప్రతిష్ఠ, ధ్వజపట ఆరాధన, ధ్వజారోహణం,గరుడబలి, ప్రసాద నివేదన అనంతరం ఆ ప్రసాదాన్ని సంతానార్థులైన జంటలకు వితరణ చేయడం జరిగింది.ఈ ప్రసాద స్వీకరణకు ఎన్నో జంటలు, ఎక్కడెక్కడినుంచో రావడం విశేషం.

కన్నులపండువగా జరిగిన ధ్వజారోహణం అనంతరం నిత్యపూర్ణాహుతి, తీర్థప్రసాద వితరణ జరిగాయి.శ్రీరంగగిరి వైభవం భాగ్యనగరమంతా వ్యాపించి,నగరానికే ఈ కొండ గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా మారిందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. దేవాలయ అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, గంధం నాగేశ్వర్ రావు,ఆకుల మహేందర్, జంపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాక్షేత్రంలోనే ఉంటా.. ప్రజా సమస్యలపై పోరాడుతా!

**కాంగ్రెస్ హయాంలోనే అమరవీరులకు గుర్తింపు**

**వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుంది....**

**పట్నం సునీత మహేందర్ రెడ్డి**

కూకట్‌పల్లి, జూన్ 7(వాయిస్ టుడే) కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని వికారాబాద్ జెడ్పి చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గం చెందిన పలువురు నాయకులు కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో సునీత మహేందర్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం, సీఎం రేవంత్ రెడ్డి తనకు మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేసేందుకు కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం కల్పించారని వారికి నేను రుణపడి ఉంటానని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులే వారి ఓట్లు బిజెపికి వేయించారని అందు మూలంగానే తాను పరాజయం పాలయానని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో డిపాజిట్ రాని బిజెపి ఎలా గెలుపొందుతుందని అన్నారు. ఇక బిఆర్ఎస్ శకం ముగిసిపోయిందని, ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే మేలు జరుగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరుల కుటుంబాలను ఆదుకుంటారని అన్నారు. ఉద్యమంలో పోరాటం చేసిన ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీల హామీని నిలబెట్టుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. తాను ఎంపీగా ఓడిపోయి నప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల కోసం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ, ప్రజలకు సేవ చేస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. నిరుపేదలకు న్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బిజెపి, బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం తగదన్నారు. ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ప్రజలకు సేవ చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు, కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, కే రమేష్, రజిత, జోజమ్మ, అరవింద్ రెడ్డి, మేకల మైకల్, అబ్దుల్ బాకీ, శేఖర్ ఎక్స్ కౌన్సిలర్ ,శైలేష్ యాదవ్, పొడుగు అప్పారావు, ఫణి కుమార్, మాజీ అధ్యక్షుడు రాజేందర్, ఆసిఫ్ ,బాబ్జి కుమార్, బచ్చు మల్లి, రవికుమార్, నితీష్ గౌడ్, లుంగీ రాజు, సంధ్య, సుందరి, లక్ష్మి అరవింద, సాయి తేజ గౌడ్ పొన్నం, రేణుక, విజయలక్ష్మి ,సుకన్య, తదితరులు పాల్గొన్నారు.

## పైప్ లైన్ వేయడంలో నిర్లక్ష్యంమా?

**సమస్యను వెంటనే పరిష్కరించాలంటున్న స్థానికులు**



కంటోన్మెంట్, జూన్ 7 (వాయిస్ టుడే ప్రతినిధి) కంటోన్మెంట్ నియోజకవర్గం రెండో వార్డు ఇందిరమ్మ నగర్ 105వ గల్లిలో రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరుతో, వేలాదిమంది ఈ రోడ్డుపై వెళ్తున్న పిల్లలు, పెద్దలు ఎంతో అవస్థలకు గురవుతున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నహీమ్ తెలిపారు. ఈ సందర్భంగా నహీమ్ మాట్లాడుతూ... ఇటీవల నూతనంగా పైప్ లైన్ రోడ్డు వేసినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడం, ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకే, ప్రధాన రోడ్డుపై మురుగునీరు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు ప్రారంభం కాకముందుకే, ఎమ్మెల్యే శ్రీ గణేష్, బోర్డు సీఈవో మధుకర్ నాయక్ లు ప్రత్యేక చొరవ తీసుకొని, సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.



## జులై 7న చలో వరంగల్

**మాదిగల ఆత్మగౌరవ కవాతు ను విజయవంతం చేయండి**

సికింద్రాబాద్, జూన్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో జులై7 వ తేదీన నిర్వహించనున్న చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఎస్పి హైదరాబాద్ జిల్లా అధ్యక్షుల నరసింహారావు మాదిగ పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలోని పార్సిగుట్ట న్యూ అశోక్ నగర్ జీహెచ్ఎంసి కమ్యూనిటీ హాల్లో శుక్రవారం ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాల జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి నరసింహారావు ముఖ్యతిదిగా హాజరై మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జులై 7వ తేదీన వరంగల్లో మాదిగల ఆత్మగౌరవ కవాతును నిర్వహించనున్నట్లు చెప్పారు. లక్షలాదిమంది మాదిగ యువకులతో నిర్వహించబోతున్న. ఈ కవాతుకు జిల్లా లోని మాదిగ విద్యార్థులు, మేధావులు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని సూచించారు. జులై ఆరవ తేదీనే ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలను పూర్తి చేసుకొని ప్రతి ఒక్కరూ తెల్ల చొక్కా, నల్ల ప్యాంటు డ్రెస్ కోడ్ తో కవాతుకు హాజరుకావాలని తెలిపారు. సమావేశంలో ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు రాజు మాదిగ, ఎంజెఎఫ్ లక్ష్మణ్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు సోమశేఖర్ మాదిగ, ఏంఎస్పి హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి దప్పు మల్లికార్జున్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కళంకితము లేని తన కలంతో... ప్రశ్నించే గొంతుకై.. చట్టసభల్లో అడుగుపెడుతున్న" తీన్మార్ మల్లన్న"



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– కళంకితము లేని తన కలంతో నాలుగు గోడల మధ్యలో ఉన్న రహస్యాలను బయిటికి తీసి భాహ్యా ప్రపంచానికి తెలియజేసి, అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధిగా పని చేస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్న" తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ ప్రశ్నించే గొంతుకై "నేడు చట్టసభల్లో అడుగుపెట్టడం నిజంగా నల్గొండ, ఖమ్మం,వరంగల్ మూడు జిల్లాల గ్రాడ్యుయేషన్ మేధావులకు ఎంతో అదృష్టంగా భావించవచ్చు. అనునిత్యం నిరుపేద ప్రజల కోసం వారి పక్షాన నిలబడుతూ, ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూ ఆయా పాలక ప్రభుత్వాల ను నిలదీస్తూ ప్రజల గొంతుకై గత కొన్ని సంవత్సరాలుగా "క్యూ న్యూస్ ను "ప్రారంభించి ఎండిగా కొనసాగుతూ ప్రజా సమస్యలపై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వాస్తవాలను బయటికి తీసి,బాహ్య ప్రపంచాన్ని తెలియజేసి, పాలక ప్రభుత్వాలను నిలదీస్తూ పేదల ప్రక్షాన నిలబడ్డ "తీన్మార్ మల్లన్న"ను కాంగ్రెస్ జాతీయ పార్టీ, గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీగా బరిలోకి దించడం అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆ మూడు జిల్లాల ఎమ్మెల్యేలు, మంత్రులు,మద్దతు పలకడంతో తీన్మార్ మల్లన్న విజయానికి నాంది అని, అందుకు గ్రాడ్యుయేషన్ మేధావులంతా ఎంతో కృతజ్ఞతలు అని చెబుతున్న మాటలివి. గత కొన్ని సంవత్సరాలుగా తన కలం తోనే "బుల్లెట్టు లేని గన్నులా" వ్యవహరిస్తూ నిరుపేద ప్రజలకు మరింత చేరువై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మంచి కలం వీరునిగా గుర్తింపు పొంది ప్రజాభిమానం, ప్రజాదరణ పొంది,తెలంగాణ రాష్ట్ర ప్రజల అభిమానిగా ముందు కొనసాగుతున్న తీన్మార్ మల్లన్న నేడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించి చట్టసభల్లో అడుగుపెట్టడం,మేధావుల ప్రక్షాన నిలబడి సమస్యల పరిష్కారానికి ఆయన గొంతుకను చట్టసభల్లో విప్పనున్నారు. ఏదైనా సరే మీడియాలో పని చేసే ఏ వ్యక్తి అయినా సరే,ఏ వ్యక్తి అయినా సరే అన్ని వర్గాలకు న్యాయం చేయకపోవచ్చు. కానీ పేదల ప్రక్షాళన నిలబడి ప్రజాభిమానిగా, ప్రజాధరణ పొంది, అవినీతికి పాల్పడుతున్న వారిని ఎండగట్టే విషయంలో వెనుకాడని" తీన్మార్ మల్లన్న పై "అవినీతిపరులే విమర్శలకు గురి చేశారు. మీడియా రంగంలో బుల్లెట్టులా దూసుకెళ్తున్న "తీన్మార్ మల్లన్న చూసి" ఓర్వలేని గుంట నక్కలైన కొంతమంది మీడియా వారు, వాట్సఅప్ గ్రూప్లలో తీన్మార్ మల్లన్న కోసం దుష్ప్రచారం చేసిన సంగతి విధితమే. కానీ వారికి "ఎగర రాక గజ్జులు బాగాలేవు అన్నట్లుగా" వ్యవహరించి నిత్యం ఆయన కోసం పనికిరాని పుస్తకం విప్పి,ఆయనను కొంతమంది ఓరువలేని మీడియా దుర్మార్గులే చెడును ప్రచారం చేయడం, వారి దుర్మార్గానికి పరాకాష్ట అని చెప్పవచ్చును. అతనిపై దుష్ప్రచారం ఎంత చేసినా ప్రజల గుండెల్లో ఆయన నిలిచిపోయాడని, ఆయనపై దృష్ప ప్రచారం చేయడం "సూర్యుడు పై ఉమ్మివేసినట్లేనని" పలువురు మేధావులు తమ అభిప్రాయాలు వినిపిస్తున్నారు. ఏది ఏమైనా సరే ఒక మీడియాలో పనిచేసే నిరుపేద బిడ్డ ఆ స్థాయికి ఎదిగారంటే ప్రజాభిమానమే ముఖ్యమని, ముఖ్యంగా మేధావులు ఎన్నుకున్న ఈ ఎన్నిక అని, దుష్ప్రచారం చేసే కొంతమంది మీడియా వారు..మీరు కూడా అంతటి స్థాయికి ఎదిగితే.. మిగతా మీడియా వారు సంతోషపడతారని ప్రజల అభిప్రాయం. ఓ నాయకుడే కానీ,ఓ వ్యక్తి కానీ, ఈ సందర్భంగా "తీన్మార్ మల్లన్న వాయిస్ టుడేతో" ఫోన్లో మాట్లాడుతూ.. ఎంత విమర్శకు గురవుతారో ప్రజల్లో అంత అభిమానం పొందుతారని, మంచివారిని ప్రజలు ఎప్పుడైనా గుర్తిస్తారని, ఎన్ని రోజులు ఉన్నా" వెన్న కరగక మానదు..బంగారం తరగక మానదు..వజ్రం తన స్వరూపాన్ని వెలుగు చూపక మానదు.." అయినా వెన్న,బంగారం,వజ్రానికి, ఉన్న విలువ విలువనే అని తనను విమర్శించిన మేధావులైన యోధులకు ఈ మాట చెబుతున్నా దీర్ఘంగా ఆలకించాలని "తీన్మార్ మల్లన్న" అన్నారు. ఏది ఏమైనా తన విజయానికి మూడు జిల్లాల గ్రాడ్యుయేషన్ మేధావులు ఓటు వేసి తనను చట్టసభల్లోకి అడుగు పెట్టేందుకు అర్హత కల్పించిన మేధావులకు,అభిమానులకు ఎమ్మెల్యేలకు మంత్రులకు తన పార్టీ అభిమానులకు అందరికీ కూడా "తీన్మార్ మల్లన్న "అలియాస్ చింతపండు నవీన్ పేరుపేరునా కృతజ్ఞతలు చేశారు.



## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన జై గౌడ్ ఉద్యమ నాయకులు

సికింద్రాబాద్, జూన్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ పేరు పెట్టేందుకు అధికారిక ఏర్పాట్లు జరుగుతున్నాయని జైగౌడ్ ఉద్యమ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వట్టికూటి రామారావుగౌడ్ చెప్పారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రామారావుగౌడ్ మాట్లాడుతూ పాపన్న పేరును జిల్లాకు పెడతామని కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో చేసిన వాగ్దానాన్ని నెరవేర్చే దిశగా చర్యలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో గీతకార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిమాయత్నగర్ కార్పొరేటర్ జి. రామన్ గౌడ్, టీపీసీసీ కార్యదర్శి సత్యంగౌడ్ పాల్గొన్నారు.

## నీట్ 2024లో భారీ అవినీతి: బీఆర్ఎస్వి



సికింద్రాబాద్, జూన్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): దేశంలో నీట్ 2024 పేరుతో భారీ అవినీతికి పాల్పడ్డారని బీఆర్ఎస్వీ ఓయూ నాయకుడు నాగేందర్ కోదాటి ఆరోపించారు. కేంద్రప్రభుత్వం, ఎన్టిఎ లు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని మండిపడ్డారు. ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో 720 మార్కులకు గాను 67 మందికి 720 మార్కులు వచ్చాయని గుర్తు చేశారు. ఇది సాధ్యంకానిదని మేధావులు, వైద్యులు ఘంటాపథంగా చెబుతున్నారన్నారు. ఒకే పరీక్షా కేంద్రంలో పరీక్ష రాసిన ఆరుగురికి 720 మార్కులు రావడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. 180 ప్రశ్నలకు ఒక్కో ప్రశ్నకు నాలుగు మార్కుల చొప్పున మొత్తం 720 మార్కులకు పరీక్ష నిర్వహించగా, 719, 718 మార్కులు ఎలా వస్తాయని ప్రశ్నించారు. విద్యార్థులు ఎంతో కష్టపడి పెద్ద పెద్ద నగరాల్లో లక్షలు ఖర్చు చేసి కోచింగ్ లు తీసుకున్నప్పటికీ, ఎన్టిఎ అవినీతితో అదంతా వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అవినీతి వెనుక పెద్దపెద్ద రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు ఉన్నారని అనుమానం వ్యక్తం చేశారు. ఎన్టీఏ డైరెక్టర్ను తక్షణమే అరెస్టు చేసి, సీబీఐకి కేసు అప్పగించాలని డిమాండ్ చేశారు. పరీక్షను తిరిగి నిర్వహించాలని, అప్పుడే విద్యార్థులకు న్యాయం జరుగుతుందన్నారు.



## మోహినికుంటా మల్లన్న గుడి భూమి కబ్జా..

**అధికారులు చర్యలు తీసుకోవాలని సంఘం సభ్యుల డిమాండ్**

రుద్రంగి, జూన్07, వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రలోని మోహినికుంటా మల్లన్న గుడి భూమిని కబ్జాకు కొందరూ ప్రయత్నిస్తున్నట్లు యాదవ సంఘం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా యాదవ సంఘం సభ్యులు మాట్లాడుతూ... యాదవుల ఆరాధ్య దైవం అయినటువంటి మల్లన్న స్వామి ఆలయ స్థలాన్ని అక్రమించుకోవలనే ఉద్దేశంతో గుడి ముందు భాగంలో ఇష్టానుసారంగా ట్రాక్టర్ తో దుక్కి దున్నారని అన్నారు. మల్లన్న దేవాలయానికి సంబంధించిన స్థలాన్ని అలయనికే వదిలిపెట్టలని అన్నారు. దేవుడి స్థలాన్ని కూడా అక్రమించడం సరైన పద్దతి కాదని వారు అన్నారు. ఎంతో మంది భక్తులు శ్రద్ధలతో పూజలు నిర్వహించే మల్లన్న ఆలయానికి రక్షణ లేకుండా పోయిందని అన్నారు. ఇప్పటికైనా దేవాలయ స్థలాన్ని ఆలయానికే వదిలి పెట్టాలని సూచించారు. అలాగే అధికారులు ఇట్టి విషయంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# అనుమతి లేని జూనియర్ కళాశాలలను మూసివేయాలి

**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలి**



కరీంనగర్ టౌన్, జూన్ 07 ( వాయిస్ టుడే): జిల్లా కేంద్రంలో అనుమతి లేని జూనియర్ కళాశాలలను మూసివేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ బోర్డ్ ఆఫీసర్ వెంకటేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు ఆసంపెల్లి వినయ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఇంటర్మీడియట్ కళాశాల సమస్యల పరిష్కరించాలి, అదేవిధంగా ఇంటర్మీడియట్ కళాశాలలో ఫీజుల నియంత్ర చట్టం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కరీంనగర్లో నారాయణ, రేసొనెన్స్ లాంటి కార్పొరేటర్ కళాశాలలో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ సమ్మర్ హాలిడేస్ లో కూడా క్లాస్ లు నడిపిస్తున్న కానీ జిల్లా అధికారులు ఎందుకు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సరిపడా అధ్యాపకులు లేక ఇతర అధ్యాపకులతో విద్యార్థులు చదువుతున్న పరిస్థితి కనిపిస్తుంది. కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. విద్యార్థులకు మరుగుదొడ్లు, మూత్రశాలలు, త్రాగునీరు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న డిఐఈఓ కనీసం ఇంటర్మీడియట్ కళాశాలలో పర్యవేక్షణ చేయడం లేదని తెలిపారు కావున ఇప్పటికైనా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఇంటర్మీడియట్ కళాశాలను పర్యవేక్షణ చేసి విద్యార్థుల సమస్యలు పట్టించుకోవాలని వారు కోరారు. అదేవిధంగా మండలంలో ఉన్న జూనియర్ కళాశాలలో నూతన వృత్తివిద్య కోర్సులను తీసుకువచ్చి విద్యార్థులకు అందుబాటులో ఉంచే విధంగా ఇంటర్మీడియట్ అధికారి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తిప్పారపు రోహిత్ జిల్లా కమిటీ సభ్యులు సందేశ్, సద్విత్ కుమార్, మనోజ్ పాల్గొన్నారు.

# విత్తనాల కుంభకోణంపై సమగ్ర విచారణ జరపాలి

తొర్రూరు, జూన్ 7 వాయిస్ టుడే : తొర్రూరు మండల వ్యవసాయ శాఖలో జరిగిన విత్తనాల కుంభకోణం పై సమగ్ర విచారణ జరిపించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంద)జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. శుక్రవారం రైతు సంఘం,పార్టీ ప్రతినిధి బృందం తొర్రూర్ డిప్యూటీ ఎమ్మార్వోకు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1600 బస్తాలను రైతుల పేరుతో భోగ స్ అగ్రోస్ ద్వారా అమ్ముకున్న అధికారులు,దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం, అన్ని శాఖల అధికారులు మీడియాలలో ప్రైవేట్ షాప్ లలో తనికీల పేరుతో హడావుడి చేస్తూ చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. తూతూ మంత్రంగా విచారణ చేయిస్తున్న జిల్లా వ్యవసాయ శాఖ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా నిరసిస్తున్నామని అన్నారు. యుద్ధ ప్రాతిపదికన విచారణ పూర్తి చేసి దోషులను క్రిమినల్ కేసులకు పెట్టాలని అన్నారు. 2 లక్షల రైతు రుణమాఫీని వెంటనే అమలు చేసి నూతన రుణాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ ఎమ్మెస్ స్వామినాథన్ కమిషన్ రిపోర్ట్ ప్రకారం రైతు పంటలకు గిట్టుబాటు ధర నిర్ణయించి అమలు చేయాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని లేదంటే ఆందోళన తప్పదని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బండపల్లి వెంకటేశ్వర్లు, రైతు సంఘం డివిజన్ ఉపాధ్యక్షుడు పల్లెల పాపారావు,ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు అనిల్ తో పాటు గజ్జి యాకయ్య,సాయిలు,మధు,వెంకన్న,యాకమ్మ తదితరులు పాల్గొన్నారు స్పందించిన డిప్యూటీ ఎమ్మార్వో ఉన్నతాధికారులకు తెలియజేస్తానని హామీ ఇచ్చారు.



## ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200రోజుల పని కల్పించాలి

### వ్య. కా. సం. నేత ధనుంజయ నాయుడు



సూర్యాపేట, జూన్ 7(వాయిస్ టుడే ప్రతినిధి.): ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజుల పని కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం నాడు ఆయన సూర్యాపేటలోని సిపిఐ కార్యాలయం ధర్మ బిక్షం భవన్ లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ.... ఉపాధి కూలీలకు కేంద్ర ప్రభుత్వం నిబంధన ప్రకారం 300 రూపాయలు చెల్లించాల్సి ఉండగా కేవలం 150 నుంచి 200 రూపాయలు మాత్రమే కూలీ చెల్లిస్తున్నారని,, కొన్ని మండలాల్లో కేవలం 130 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని నిత్యా జీవితావసర వస్తువుల ధరలను గమనంలో ఉంచుకొని రోజుకు 600 రూపాయల కూలీ చెల్లించాలని సంవత్సరానికి 200 రోజుల పని కల్పించాలని, కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి ఏటా బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి నిధుల కోత విధిస్తూ పనిలో అత్యంత కఠినమైన నిర్ణయాలు అమలు చేస్తూ పేదలు వ్యవసాయ కూలీలు ఉపాధి హామీ పథకానికి దూరమయ్యేలా నానా యాతనలు పెడుతున్నారని ఆయన దుయ్యబట్టారు.

వ్యవసాయం యాంత్రీకరణ అయిన తర్వాత కేవలం వ్యవసాయాన్ని మాత్రమే నమ్ముకుని గ్రామీణ ప్రాంతాల్లో జీవిస్తున్న వ్యవసాయ కూలీలకు వ్యవసాయ పనులు పూర్తయ్యాక వారి జీవనోపాధి కొరకు వామపక్ష పార్టీలు యూపీఏ1 గవర్నమెంట్ లో పోరాడి సాధించగల ఉపాధి హామీ పథకం పై బిజెపి దాని మిత్ర పక్షాలు శీతకన్ను వేశాయని కానీ బిజెపి వారి ఆటలు సాగనివ్వబోమని ఆయన హెచ్చరించారు. తాజాగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి దాని మిత్రపక్షాలకు చావు తప్పి కన్ను లొట్టబోయాయని ఉపాధి హామీ పథకం లోని పేదల పొట్టకొట్టాలని చూస్తే రానున్న స్థానిక ఎన్నికల్లో తెలంగాణలో బిజెపిని బొంద పెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు.

## మున్నూరు కాపు నాయకురాలు అనారోగ్యంతో మృతి



కోదాడ/ నడిగూడెం :జూన్ 7(వాయిస్ టుడే ప్రతినిధి): సూర్యాపేట జిల్లా, నడిగూడెం మండలం ,సిరిపురం గ్రామానికి చెందిన సోపాల మంగమ్మ (70) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం ఉదయం మృతి చెందారు. ఆమె మృతి పట్ల మున్నూరు కాపు సంఘం నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, సన్నీరు మురళి, ఆవుల రామారావు, బండ్ల కోటయ్య, పొన్నం ఏసయ్య, అలవాల రామారావు, ఏనుగుల రామారావు, కృష్ణ సాగర్ వీరబాబు, మారిశెట్టి నరసింహారావు,శెట్టి సతీష్ ,వెంకటనారాయణ, వెలగొండశ్రీహరి, నాగేశ్వరరావు, కస్తూరి లక్ష్మయ్య, ఏనుగుల సైదులు, వినయ్ వర్ధన్ , తదితరులు సంతాపం తెలిపి, నివాళులు అర్పించారు.



## చింతగూడెం గ్రామంలో కల్వర్ట్ నిర్మాణం చేపట్టాలి

### సిపిఎం పార్టీ నాయకులు శ్రీను నాయక్ డిమాండ్

షాద్ నగర్/వాయిస్ టుడే /జూన్ 7: ఫరూక్నగర్ మండలం చింతగూడ గ్రామంలో కల్వర్ట్ నిర్మాణం చేపట్టాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో వర్షంలో తెగిపోయిన రోడ్డును పరిశీలించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు శ్రీను నాయక్ మాట్లాడుతూ కాశిరెడ్డి గూడ గ్రామం నుంచి చింతగూడెం గ్రామానికి వెళ్లే దారి మధ్యలో కల్వర్టు నిర్మించాలని గతంలో పడ్డ వర్షానికి రోడ్డు నిర్మాణం ప్రమాదంగా మారిందని వెంటనే పంచాయతీ రాజ్ అధికారులు స్పందించి కల్వర్టు నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు అదేవిధంగా గ్రామంలో గుంతల మాయమైన ప్రమాదాలకు కారణం అవుతున్న రోడ్డు ను మరమ్మత్తులను చేసి రోడ్డుమీద విస్తరణ పనులను చేపట్టాలన్నారు లేనిచో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల పంచాయతీరాజ్ కార్యాలయం ముట్టడిస్తామన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సిపిఎం నాయకులు మాజీ ఉపసర్పంచ్ అర్జునమ్మ నాయకులు వెంకటేష్ మల్లారెడ్డి శివ కుమార్ సత్యం శ్రీకాంత్ రెడ్డి జగన్ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## రామకోటి రామరాజుకు ఘన సన్మానం

### 25సంవత్సరాల కృషి, పట్టుదల అమోఘం: జగదేవపూర్ భక్త బృందం

వాయిస్ టుడే జూన్ 8 (సిద్దిపేట జిల్లా ప్రతినిధి): సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం గత 25సంవత్సరాల నుండి రామకోటి రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక కృషి పట్టుదల అమోగమని జగదేవపూర్ వెంకటేశ్వర దేవాలయ కమిటీ శుక్రవారం నాడు షాలువ కప్పి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భగవంతుని సేవ చేసుకోవడం అందరికీ రాదన్నారు. మా జగదేవపూర్ గ్రామస్తులచె భద్రాచల సీతారాముల కళ్యానానికి గోటి తలంబ్రాలు అందజేసి, కళ్యాణం అనంతరం మళ్ళీ ముత్యాల తలంబ్రాలు మాకు అందించడం అందరికీ సాధ్యం అయ్యేపని కాదన్నారు. అలాంటి రామభక్తి సేవ చేసుకోవడం రామకోటి రామరాజుకె చెందిందన్నారు. అందుకే భద్రాచలం దేవస్థానం రామకోటి రామరాజును మరో భక్త రామదాసుగా కీర్తించి సన్మానించడం ఆయన భక్తికి నిదర్శనం అన్నాడు. ఈ కార్యక్రమంలో రామకోటి ప్రతినిధులు చిగుళ్లపల్లి వెంకటేశం, మరిపడిగే రాము, అయిత కేశవులు, బుద్ధ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు ముద్దుబిడ్డ తీన్మార్ మల్లన్న ఘన విజయం



కరీంనగర్ జూన్ 07(వాయిస్ టుడే )శాసనమండలికి జరిగిన ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించిన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.మున్నూరుకాపు ముద్దు బిడ్డ, బడుగు బలహీన వర్గాలకు కొండంత అండాదండ, ధీశాలి,ప్రశ్నించే గొంతుక మల్లన్న (చింతపండు నవీన్) గెలుపు పట్ల గాంధీ హర్షం వ్యక్తంచేశారు.అన్ని వర్గాల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ,అందరి హృదయాలను చూరగొంటూ మల్లన్న రాజకీయంగా మరింత ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.

## ప్రైవేటు పాఠశాలల్లో విక్రయాలు ఆపాలి



తొర్రూరు, జూన్ 7 వాయిస్ టుడే: ప్రైవేట్ విద్యాసంస్థల్లో పుస్తకాలు, నోట్ పుస్తకాలు , స్కూల్ యూనిఫార్మ్ ఇతర స్టేషనరీ సామాన్లు ప్రైవేట్ పాఠశాలల్లో విక్రయాలు నిలిపివేయాలని కోరుతూ స్టేషనరీ బుక్స్ వ్యాపారులు శుక్రవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు గంజి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు విక్రయాలు చేపట్టడం వల్ల తమ ఉపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విక్రయాలు చేపట్టొద్దని ఉత్తర్వులు జారీ చేసిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులకు పుస్తకాలు కొనాలని ఆదేశాలు జారీ చేస్తూ మెసేజ్లు పెడుతూ వారిని ఇబ్బందులకు గురి చేస్తుందని తెలిపారు సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు కార్యక్రమంలో స్టేషనరీ వ్యాపారులు శోభన్, ఉప్పలయ్య, వెంకట్, సూరిబాబు ,వసంత్ తదితరులు పాల్గొన్నారు.



## బల్దియా వ్యాప్తంగా ఫ్రైడే డ్రై డే కార్యక్రమం

### ప్రభుత్వ ఆదేశాల ప్రకారం దోమల నివారణ కార్యక్రమం

వరంగల్ మే జూన్ (వాయిస్ టుడే): బల్దియా వ్యాప్తంగా 66 డివిజన్ల లో శుక్రవారం "ఫ్రైడే డ్రై డే" సందర్భంగా దోమల నివారణ చర్యలు తీసుకోవడం జరిగిందని జి డబ్ల్యూ ఎం సి బయాలజిస్ట్ మాధవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా 10 వారాలు దోమ లార్వాలు వృద్ధి.చెందకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, కార్యక్రమంలో భాగంగా మలేరియా ఫీల్డ్ వర్కర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి ఇండ్లలో నిలువ ఉన్న నీటిని తొలగించడంతో పాటు నీరు నిల్వవున్న మురికి కుంటల్లో, ఓపెన్ ప్లాట్స్ మరియు నీరు నిల్వ ఉన్న గుంటల యందు. సుమారు 360 ఆయిల్ బాల్స్ ను వేయడం తో పాటు ఎం ఎల్. ఓ ఆయిల్ క్రోమో పాస్ ను పిచికారి చేయడం జరిగిందని బయాలజిస్ట్ తెలిపారు. కార్యక్రమములో హెల్త్ ఇన్స్పెక్టర్ లు బలభద్ర రవి, మధుకర్,హెల్త్ అసిస్టెంట్స్ రమేష్,ప్రకాష్,సంపత్, శ్యామ్,శివ కుమార్ ,శ్రవణ్ కుమార్,మల్లేశం,శ్రీనివాస్, అజీ,పాశం రవి,మహమూద్,మరియు యు ఎం ఎస్ ఫీల్డ్ వర్కర్స్ పాల్గొన్నారు.ద

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలి

### మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య




తొర్రూర్ జూన్ 07 వాయిస్ టూడే: పరిసరాల ను పరిశుభ్రం గా ఉంచు కోవాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు.శుక్రవారం ఫ్రైడే డ్రై డే లో భాగం గా నిలిచి ఉన్న వర్షపు నీటి ని కచ్చా కాల్వ ద్వార వంపు లోకి చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భం గా చైర్మన్ మాట్లాడుతూ.,దోమల ద్వార వ్యాప్తి చెందే వ్యాధుల ను అరికట్టడాని కి ఎప్పటికప్పుడు చర్య లు తీసుకుంటున్నట్టు తెలియ చేశారు.ప్రతి ఒక్కరు పరిసరాల ను పరిశుభ్రం గా ఉంచు కోవాలని కుళ్లి పోయిన కూరగాయల ను కంపోస్ట్ షెడ్డు కు తరలించాలని సిబ్బంది కి సూచించారు.పరిసర ప్రాంతాల ను పరిశీలించి శానిటేషన్ నిర్వహణ పై సిబ్బంది కి పలు సూచన లు చేశారు.ప్రతి ఒక్కరు పరిసరాల ను పరిశుభ్రం గా ఉంచు కోవాలని ఇంటి ముందల నీరు నిల్వ ఉండ కుండ చూసు కోవాలని తెలియ చేశారు.మిషన్ భగీరథ ద్వార అందించే త్రాగు నీటి లో కలుషితం లేకుండ గేట్ వాళ్ల ను మరమ్మత్తులు చేసి గేట్ వాల్ లీకు కాకుండ ప్యాకింగ్ తాడు చుట్టాలన్నారు. సహజం గా వర్ష కాలం లో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తం గా ఉండాలని తెలియ చేశారు.ప్రతి ఒక్కరు తడి చెత్త పొడి చెత్త.వేరు చేసి మున్సిపల్ బండి కి అందించాలన్నారు.సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ బ్యాన్ ప్రతి ఒక్కరూ క్లాత్ బ్యాగ్ ను ఎవరైతే ప్లాస్టిక్ వినియోగించినట్లయితే జరిమాన విధించ బడుతుందని తెలియ చేశారు.కార్యక్రమం లో జవాన్ రాజశేఖర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి సంక్షేమ పరివార సేవ సొసైటీ 12వ వార్షికోత్సవము





**రెడ్డి బాడీ చే నూతన రెడ్డి కమిటీ ఎన్నిక,**

**రెడ్డి బాడీ అధ్యక్షుడు ముద్దం విక్రమ్ రెడ్డి-(అమ్మాపురము-ఎంపిటిసి),**

తొర్రూర్ జూన్ 07 వాయిస్ టూడే: తొర్రూర్ పట్టణ స్థానిక లయన్స్ భవన్ లో ఈ రోజు రెడ్డి సంక్షేమ పరివార సేవా సొసైటీ 12 వ వార్షికోత్సవం ఎడ్ల బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశాని కి ముఖ్య అతిథి గా స్థానిక ఎంఎల్ఎ,మామిడాల.యశస్వినిరెడ్డి-ఝాన్సీరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భం గా నూతనం గా ఎన్నికైనటు వంటి బాడి చే ప్రమాణ స్వీకారం చేయించారు.నూతన బాడీ అధ్యక్షుడు గా ముద్ధం విక్రమ్ రెడ్డి ప్రధాన కార్యదర్శి గా ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి కోశాధికారి గా వెన్నం రవీందర్ రెడ్డి ఉపాధ్యక్షులు కొండం నరసింహారెడ్డి,వల్లపు రెడ్డి,సుధీర్ రెడ్డి,సహాయ కార్యదర్శులు గా తీగల ఉపేందర్ రెడ్డి,కొత్త చంద్రశేఖర్ రెడ్డి,సహాయ కోశాధికారి గా రావుల అనిల్ రెడ్డి,సొంటిరెడ్డి భాస్కర్ రెడ్డి లను ప్రమాణం చేయించారు.ఈ సందర్భం గా ఎంఎల్ఎ మాట్లాడుతూ.,రెడ్డి సంక్షేమ పరివారం సేవ సొసైటీ 12 సంవత్సరాలు గా అనేక సహాయ కార్యక్రమాలు చేస్తూ పేద రెడ్డి రైతుల కు టార్ఫాలిన్స్ పవర్ స్ప్రేయర్లు ప్రమాదం లో చని పోయిన వారికి ఆర్థిక సహాయం పేద విద్యార్థుల కు స్కాలర్ షిప్స్ లాంటివి చాల గొప్ప విషయం తెలియ చేశారు.ఈ సందర్భం గా ప్రభుత్వం తరఫున,నా తరపున ఏమైన అవసరముంటే తప్పని సరి సహాయం చేస్తానని మాట తెలియ చేశారు.కార్యక్రమం లో డైరెక్టర్స్ కాందాటి అచ్చిరెడ్డి ముద్దం మహబూబ్ రెడ్డి,సూరం ఉపేందర్ రెడ్డి,కాటం.అనంతరెడ్డి,హనుమాండ్ల దేవేందర్ రెడ్డి,ఎక్కటి నాగిరెడ్డి మిరియాల నరేందర్ రెడ్డి,యలక.రఘునాథరెడ్డి,మిరియాల సతీష్ రెడ్డి,కాల్సాని సంపత్ రెడ్డి,ఎలపాటి వెంకటరెడ్డి,పోరెడ్డి వినోద్ రెడ్డి, పల్ల వేణుమాధవ్ రెడ్డి,కొండం అశోక్ రెడ్డి,ముద్దం వీరారెడ్డి, కాసాని అశోక్ రెడ్డి,కాందాడి అశోక్ రెడ్డి,కేతిరెడ్డి నరేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శనివారం, 8 జూన్ 2024



## విద్యార్థినికి అండగా నిలిచిన తహసిల్దార్ నాన్య నాయక్

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా జూన్ 7: నవాబు పెట్ మండలం పరిధిలోని కూచూరు,దొడ్డిపల్లి గ్రామానికి చెందిన అనాధ విద్యార్థిని వైష్ణవి ఉన్నత చదువులు చదువుకోవడానికి తహసిల్దార్ నాన్య నాయక్ తన సహకారం అందించారు. గతంలో మండల కేంద్రంలోని కెజిబివిని సందర్శించిన అప్పటి జిల్లా కలెక్టర్ వెంకట్ రావు వైష్ణవి చదువులో చురుకైన విద్యార్థిని అని ఆమె అనాధ అని తెలుసుకొని ఉన్నత చదువుల కోసం సహకారం అందిస్తానని, ఎంత చదివిన తానే ఖర్చులు భరిస్తానని అప్పట్లో హామీ ఇచ్చారు. వెంకట్ రావు బదిలీపై వెళ్లడంతో శుక్రవారం విద్యార్థిని వైష్ణవి తన నాయనమ్మ పిట్టెలి లక్ష్మమ్మతో కలిసి ఎమ్మార్వో నాన్య నాయక్ ను కలిసి తమ దీనస్థితిని వివరించారు. ఆ విద్యార్థిని ధీనగాథ విని చలించిపోయిన తహసిల్దార్ వెంటనే విద్యార్థిని చదువుకోవడానికి అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోటు బుక్కులు గైడ్లు పెన్నులు, పెన్సిల్లు, ప్యాడ్, స్కూల్ బ్యాగ్ వస్తువులు అందజేశారు.

## గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలకు ఏర్పాట్లు అన్ని పూర్తి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 7) జూన్ 9న నిర్వహించనున్న గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదేశాలక అనుగుణంగా జిల్లాలో పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటిసారిగా బయోమెట్రిక్ పద్ధతిన పరీక్షలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. జిల్లాలో మొత్తం 8875 మంది పరీక్షలకు హాజరుకానున్నారని, ఇందుకుగాను జిల్లాలో 21 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. జూన్ 9న ఉదయం10:30 మధ్యాహ్నం 1:00 గంట వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తామని, 10 గంటలకు పరీక్ష కేంద్రాల ప్రధాన గేట్లుమూసివేస్తారని తెలిపారు. సెల్ ఫోన్లు మరియు ఎలక్ట్రానిక్ సంబంధించిన వస్తువులు పరీక్ష కేంద్రాల్లోనికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబడవు అని తెలిపారు. పరీక్షకు హాజరయ్య అభ్యర్థులు ఒకరోజు ముందే తమ పరీక్ష కేంద్రాన్ని తెలుసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్స్ టీఎస్పీఎస్సీ సైట్ నుంచి డౌన్లోడ్ వేసుకోవచ్చు అని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ఉదయం 9 గంటలకే చేరుకోవాలని అన్నారు.

## 9న జ్యునియర్ సివిల్ జడ్జి మోడల్ టెస్ట్



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 7) ఈ నెల 23న తెలంగాణ హై కోర్టు వారు నిర్వహించనున్న జ్యునియర్ సివిల్ జడ్జి స్క్రీనింగ్ టెస్ట్ ను యువ న్యాయవాదులు విజయవంతంగా ఎదుర్కోవడంలో సహాయ పడేందుకు నమూనా మోడల్ టెస్ట్ ను కొత్తగూడెంలో ఈ నెల 9న నిర్వహింవహనున్నట్లు ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.వి. ప్రసాద రావు, రమేష్ కుమార్ మక్కడ్ తెలిపారు. ఏ.ఐ.ఎల్.యు. ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పరీక్ష, కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ హాలులో ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా అన్ని జిల్లా కేంద్రాల్లోని మోడల్ టెస్ట్ నిర్వస్తున్నట్లు వారు తెలిపారు. ఈ పరీక్షలో పాల్గొనదలచిన వారు తమతో పాటు కిలారు పురుషోత్తం రావు, పి.కిషన్ రావు, ఎస్. వెంకట నర్సయ్య, జె. శివారాంప్రసాద్‌లను సంప్రదించవల్సిందిగావారు విజ్ఞప్తి చేశారు.

## నామ్య తండా ప్రీమియర్ లీగ్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేత



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా జూన్ 7: బాల్ నగర్ మండల నామ్య తండా గ్రామ పంచాయతీ వనమోనిగూడ సీజన్ 4 గత వారం రోజులుగా సీ ఎస్.కె కెప్టెన్ (సంపంగి రవి) , ఎస్ ఆర్ హెచ్ కెప్టెన్ వస్పుల శ్రీనివాసులు, కేకేఆర్ కెప్టెన్ గందది వెంకటేష్ ఆర్ సి బి కెప్టెన్ పి బాలరాజు 4 జట్టులు ఆడగా ఈ రోజు ఫైనల్ మ్యాచ్ రెండవ బహుమతి 10,000 సభవట్ కుమార్ నాయక్ బీజేవైఎం అధ్యక్షులు బాలానగర్ మండల, మొదటి బహుమతి భాస్కర్ ఇవ్వగా టోర్నీ కి సంబందించిన ట్రోఫీ కప్పులు తెప్ప మణి ముదిరాజ్ అందజేశారు.. మరియు విదంగా సీ ఎస్.కె టీమ్ జెర్సీలు పాత్లవత్ గోపాల్ నాయక్, ఎస్ ఆర్ హెచ్ టీమ్ జెర్సీలు సభవత్ రాజేందర్ నాయక్ , కేకేఆర్ టీమ్ జెర్సీలు చాడ శ్యామ్ సుందర్ రెడ్డి , ఆర్ సి బి టీమ్ జెర్సీలు దామోదర్ తివారి స్పాన్సర్ చేశారు.. టోర్నీ ఫైనల్ మ్యాచ్ కావడంతో అన్నదానం నర్సింగ్ దాస్ తివారి, బర్రె రాజు, బర్రె బాలరాజ్ లు అన్నదానం చేశారు.. ఇట్టి టోర్నీ ని విజయవంతం చేసిన ఆర్గనైజర్స్ సంపంగి రవి , గందది వెంకటేష్ , సభావత్ సేవ్య, ఆంజనేయులు, రమేష్, బాలరాజ్ , ప్రభు అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

# గరం గరంగా కామారెడ్డి జిల్లా జడ్పీ సమావేశం

**- అక్రమంగా మట్టి, మొరం, ఇసుక ఖనిజ సంపదను ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా రవాణా చేసినట్లయితే కఠిన చర్యలు**

**- జడ్పీ చైర్పర్సన్ శోభా రాజు...**



కామారెడ్డి బ్యూరో జూన్ 7 వాయిస్ టుడే: అక్రమంగా మట్టి, మొరం, ఇసుక ఖనిజ సంపదను ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా రవాణా చేసినట్లయితే కఠిన చర్యలు జడ్పీ చైర్పర్సన్ శోభా రాజు అన్నారు. జిల్లాలో మైనింగ్ అక్రమ రవాణా ప్రజా ప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ శాఖల సమావేశం తో పనిచేసి అక్రమ రవాణాను అరికట్టాల్సిన బాధ్యత సంబంధిత శాఖలపై ఉందని హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా ఇలాంటి ఫిర్యాదులు అనేకం వస్తున్నాయని, తమ దృష్టికి వచ్చిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేసి పార్టీలు మాట్లాడుతూ, ఇరిగేషన్ శాఖ లో పనితీరు సరిగా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ వేదవతిని పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. సభ్యులు అడిగిన ప్రశ్నను సమాధానం ఇవ్వకుండా మాట్లాడటంపై ఇరిగేషన్ శాఖ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరిగేషన్ శాఖలో వారికి నోటీసులు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వ్యవసాయ శాఖపై జరిగిన సమీక్షపై,నకిలీ విత్తనాల విక్రయదారుల పట్ల కఠినంగా వ్యవహరించాలని, అవసరమైతే పిడి ఆక్ట్ క్రింద కేసులు నమోదు చేసి దుకాణాలు సీజ్ చేయాలని బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి అధికారులకు సూచించారు. వరినాట్లు ప్రారంభమైనందున రైతులు నకిలీ విత్తనాల వల్ల నష్టపోకుండా వ్యవసాయాధికారులు అవగాహన కలిగించాలన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా పరిషద్ చైర్ పర్సన్ దఫేదార్ శోభ రాజు అధ్యక్షతన జరిగిన జిల్లా ప్రజా పరిషద్ సాధారణ సర్వ సభ్య సమావేశంలో వ్యవసాయ రంగాన్ని సమీక్షిస్తూ టాస్క్ ఫోర్స్ బృందాల ద్వారా విస్తృత తనిఖీలు నిర్వహిస్తూ నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టాలని పోచారం సూచించారు. రైతులకు అవసరమైన పచ్చిరొట్ట విత్తనాలు సరిపడా అందించాలని సూచించగా ఇప్పటి వరకు 4,600 క్వింటాళ్ల జిలుగు, 1343 క్వింటాళ్ల జనుము విత్తనాలను అందజేశామని, అదనపు కేటాయింపుకు ప్రతిపాదనలు పంపామని కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ప్రభుత్వం సన్న ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇస్తుందని ప్రకటించిన విషయాన్ని రైతులకు తెలిపి సన్న ధాన్యం పండించేలా వ్యవసాయ విస్తరణాధికారులు అవగాహన కలిగించాలన్నారు. కొత్తగా ఏర్పడిన మండలాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని, ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ కాన్పులు పెరిగేలా చూడాలన్నారు. సదరం ఆన్ లైన్ స్లాట్ బుకింగ్ లో సాంకేతిక కారణంగా వికలాంగులు నష్టపోకుండా మానవతా దృక్పథంతో వ్యవహరించి సదరం సర్టిఫికెట్లు అందించేలా చూడాలని కోరగారాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడి ఆన్ లైన్ సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. రెండు పడకల గదుల ఇళ్ల పెండింగు బిల్లుల చెల్లింపులు జరిగేలా చూడాలని, కొత్త పథకాల అమలు, పాత పథకాల పేరు మార్పులపై ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించాలని పోచారం శ్రీనివాస్ రెడ్డి కోరారు.

విద్యా శాఖ ను సమీక్షిస్తూ రెండు, మూడు రోజులలో అన్ని పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులను అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద 947 పాఠశాలలో విద్యుత్, మంచినీరు, టాయిలెట్స్, చిన్న చిన్న మరమ్మత్తు వంటి పనులు గుర్తించి చేపట్టామన్నారు. గతంలో టాయిలెట్స్ యూనిట్ల నిర్మాణానికి 2 ,3 లక్షల వరకు అంచానాలు ఉండగా నేడు క్రింద ఒక లక్ష రూపాయల లోపే టాయిలెట్స్ యూనిట్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అదేవిధంగా పాఠశాలలను, టాయిలెట్స్ శుభ్రం చేయుటకు ఒక ఉద్యోగి ఏర్పాటుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, త్వరలో నిర్ణయం వెలువడనుందని,మన ఊరు మన బడి క్రింద 18 కోట్ల పెండింగ్ బిల్లుల చెల్లింపుకు చర్యలు తీసుకుంటున్నామని సభ్యులు అడిగిన ప్రశ్నలకు కలెక్టర్ సమాధానమిచ్చారు.

పౌర సరఫరాల శాఖ ను సమీక్షిస్తూ ఆరుగాలం కష్టించి పండించి అకాలవర్షాల వల్ల ధాన్యం తడిచి బాధపడుతున్న రైతుల నుండి క్వింటాల్ కు 5 కిలోల చొప్పున తరుగు తీయడం బాధాకరమని, వచ్చే సీజనుకైనా ప్రణాళికాబద్ధంగా ధాన్యం కొనుగోలు చేయాలని పలువురు సభ్యులు సూచించారు. రైతుల నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తున్న చౌక ధరల దుకాణాల ద్వారా దారుణమైన బియ్యం సరఫరా చేస్తున్నారని, వసతి గృహాలు, పాఠశాలలో విద్యార్థులు భోజనం చేయలేని పరిస్థితులలో ఉన్నారని సభ్యులు బాధను వ్యక్తం చేయగా వారంలో ఒక రోజు తహసీల్దార్లు తప్పక హాస్టల్స్,స్కూల్స్ సందర్శించి భోజనం రుచి చూసి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తున్నామన్నారు.

భూగర్భ జలాల పెంపునకు ఉపాధి హామీ పథకం క్రింద జిల్లాలో 20 వేల పంపాడ్స్ నిర్మాణాలు చేపట్టాలని ప్రణాళిక రూపొందించామని కలెక్టర్ తెలిపారు. ఇజిఎస్ క్రింద 4,285 పనులు చేపట్టి 22 లక్షల 60 వేల మందికి ఉపాధి కల్పించామన్నారు. గత రెండు, మూడు సంవత్సరాల నుండి వితంతు పింఛన్లు మంజూరు కావడం లేదని సభ్యులు ప్రశ్నించగా తగు ప్రాసెస్ చేస్తున్నామన్నారు.

పలు ప్రాంతాలలో రోడ్లు అద్వాన్నంగా ఉన్నాయని, వర్షాకాలం ప్రారంభమైనందున ఆర్ అండ్ బి, పంచాయత్ రాజ్ శాఖల ద్వారా మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రమాదాలు జరగకుండా చిన్న చిన్న గుంతలను ఎప్పటికప్పుడు పూడ్చాలని, అవసరమైన దగ్గర బ్రిడ్జిల నిర్మాణం, స్పీడ్ బ్రేకర్లు వంటివి ఏర్పాటు చేయాలని సభ్యులు కోరారు.

నీటిపారుదల శాఖను సమీక్షిస్తూ కాళేశ్వరం ప్రాజెక్ట్ 22వ ప్యాకేజి పనులు, మంజీరా ఎత్తిపోతల పథకం పనులు కొనసాగుతున్నాయని అన్నారు. రైతులు తమ పంట పొలాలకు చెరువుల నుండి మట్టి తీసుకెళ్లుటకు అభ్యంతరం చెప్పవద్దని , రెవిన్యూ, మైన్స్ శాఖల సమన్వయంతో పర్యవేక్షించాలని, రైతుల మధ్య అపోహాలు సృష్టించవద్దని కలెక్టర్ ఎస్ ఈ ని ఆదేశించారు.

పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ కార్యక్రమాలను కూడా సమీక్షించారు. ఇదే చివరి జెడ్పి సమావేశమని, గత ఐదేండ్ల నుండి సభలు, సమావేశాలు సజావుగా నిర్వహించి ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరింప జేయడంలో సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులకు చైర్ పర్సన్ శోభ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ చందర్, జెడ్పి వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, జిల్లా అధికారులు భాగ్యలక్ష్మి, చంద్రశేఖర్, విజయలక్ష్మి, రాజు, నిత్యానందం,హనుమంత రావు, రవి శంకర్, రాజేంద్ర కుమార్, జెడ్పిటిసి సభ్యులు, ఎంపిపిలు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం తగదు

**ప్రభుత్వ ఆసుపత్రుల్లో డుమ్మా కొడితే కఠిన చర్యలు**

**మెడికల్ కాలేజీలో వసతులు మెరుగుపరుస్తా**

**వైద్య శాఖలో గ్రూపు తగాదాలు వద్దు**


**మెడికల్ కాలేజీలో పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలి**

**వైద్యులు ప్రొఫెసర్లు అధికారులు వైద్య సిబ్బంది మెరుగైన సేవలు అందించాలి**

**మెడికల్ కాలేజీ, జిల్లా ఆస్పత్రి, ఆరోగ్యశాఖ సమీక్షలో కామారెడ్డి ఎమ్మెల్యే రమణారెడ్డి**

కామారెడ్డి బ్యూరో జూన్ 7 వాయిస్ టుడే: ప్రభుత్వ మెడికల్ కాలేజీలు జిల్లా ఆస్పత్రిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పేదలకు ప్రజలకు మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సేవలలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా ఆసుపత్రి భవనంలో ప్రభుత్వం మెడికల్ కాలేజీ, జిల్లా ఆసుపత్రి, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. మండల ప్రభుత్వ ఆసుపత్రులు,కమ్యూనిటీ సెంటర్లలో, వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలో పేదలకు మహిళలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పు వని కామారెడ్డి ఎమ్మెల్యే హెచ్చరించారు. మెడికల్ కాలేజీలో మౌనిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. మెడికల్ కాలేజీలో అవసరమున్న పోస్టుల భర్తీకి చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వానికి సిఫారసు చేస్తానన్నారు. వైద్య శాఖలో గ్రూపు తనాదాలు వద్దని అందరూ కలిసిమెలిసి పనిచేయాలని ఎమ్మెల్యే వైద్య అధికారులకు సిబ్బందికి సూచించారు. సమీక్ష సమావేశంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ సూపర్డెంట్ రామ్ సింగ్ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో సూపర్డెంట్ విజయలక్ష్మి ఇన్చార్జి డిఎంహెచ్ఓ చంద్రశేఖర్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు వైద్యాధికారులు ప్రొఫెసర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## తప్పిపోయి పాములపర్తి చెరువులో మునిగడప ఆంజనేయులు శవమై తేలాడు



వాయిస్ టుడే జూన్ 8( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): సిద్దిపేట్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండల్ గ్రామం పాములపర్తి కి చెందిన మునిగడప ఆంజనేయులు నిన్న సాయంత్రం 5 గంటలకు తప్పిపోయి పాములపర్తి చెరువులో శవమై తేలాడు తనకు తానే జారిపడ్డాడా తనకు మెంటల్ కండిషన్ సరిగ్గా లేకపోవడం వలన జరిగిన సంఘటన ఈ క్రమంలో ఘటనా స్థలానికి ఎంపీపీ పండు గౌడ్ మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డి అక్కడకు చేరుకున్నారు మర్కుక్ మండల్ ఎస్సై మధుకర్ రెడ్డి గజ్వేల్ ప్రభుత్వ ఆస్పటల్ కు శవాన్ని పోస్టుమార్టం కు పంపించారు ఎస్సై మధుకర్ రెడ్డి. జారిపడ్డాడా ఎంక్వయిరీ చేసి తెలియజేస్తానన్నారు.

## బెల్లంపల్లి 15వ వార్డులో పలు సమస్యలు తీర్చాలని కమిషనర్‌కి వినతి



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి జూన్ 7 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ ని కార్యాలయంలో కలిసి రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని వార్డ్ లో ఉన్న ప్రజలు అనారోగ్యం బారిన పడక ముందే వార్డులో ఉన్న మురికి కలవాలు నిండిపోయి ఇండ్లలోకి నీరు వస్తున్నందున వెంటనే కాలువలో పేరుకుపోయిన చెత్తని తొలగించాలని ఇండ్లలోకి నీరు రాకుండా చూడాలని అలాగే దోమల నివారణకు శానిటేషన్ చేయించి మిషన్ భగీరథ నీళ్లు ప్రతి ఒక్కరికీ అందేలా పైప్ లైన్ ను వేసి మంచి నీటి సమస్యలను త్వరగా తీర్చాలని వార్డులో ఉన్న పలు సమస్యలపై కమిషనర్ ని కోరడం జరిగింది. అందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టేకులబస్తి 15 వ వార్డు కి చెందిన యువకులు చింతల లోకేశ్వర్, బొల్లి వంశీ, రావణ్, శ్యామ్, నగేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నా ప్రైవేటు పాఠశాలలపై చర్య లు తీసుకోవాలి : దీపక్ కుమార్



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి జూన్ 7 2024 (వాయిస్ టుడే) : ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దీపక్ కుమార్ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నా ప్రైవేటు పాఠశాలలపై చర్య లు తీసుకోవాలని శుక్రవారం మంచిర్యాలలో డీఈవో యాదయ్యకు వినతిపత్రం అందజేశారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే ప్రైవేటు పాఠశాలల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని కోరారు. వివిధ రకాల ఫీజుల పేరిట విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.

## బాధితుడికి సెల్ఫోన్ అప్పగించిన ఎస్ఐ ప్రవీణ్ కుమార్



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి జూన్ 7 2024 (వాయిస్ టుడే) : మంచిర్యాల జిల్లా కాసిపేట్ మండల కేంద్రం మొబైల్ పోగొట్టుకున్న బాధితుడికి సీఈఐఆర్ పోర్టల్ ఉపయోగించి మొబైల్ దొరకబట్టి బాధితుడికి అప్పగించినట్లు కాసిపేట్ ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రజలు ఎవరైనా తమ సెల్ ఫోన్ దొంగలించబడిన, పోగొట్టుకున్న సీఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

# ఎమ్మెల్సీగా "తీన్మార్ మల్లన్న" ఘనవిజయం

## తీన్మార్ మల్లన్నకు శుభాకాంక్షలు తెలిపిన తుంగతుర్తి రవి

## ఎమ్మెల్సీ ఎన్నికల తుంగతుర్తి నియోజకవర్గ ప్రచారంలో తుంగతుర్తి రవి సక్సెస్

## తీన్మార్ మల్లన్న విజయం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు..!



వాయిస్ టుడే న్యూస్, జూన్ 07 మేడిపల్లి : ఉమ్మడి నల్లగొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫలితాలు క్షణక్షణం ఉత్కంఠ భరితంగా సాగాయి.ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మొదటి నుండి తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ భారీ మెజార్టీతో విజయకేతనాన్ని ఎగరేశారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు ఎమ్మెల్సీ ఎన్నికలలో తీన్మార్ మల్లన్నకు మద్దతుగా రవి నియోజకవర్గ కోఆర్డినేటర్ గా ప్రచార బాధ్యతలు చేపట్టిన పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న ఘన విజయం సాధించిన నేపథ్యంలో తీన్మార్ మల్లన్నకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న భారీ మెజార్టీతో గెలవడం చాలా సంతోషకరమని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిరుద్యోగులకు యువకులకు తీన్మార్ మల్లన్న ఎల్లప్పుడూ అండగా ఉంటాడని, గత నెల రోజులుగా తీన్మార్ మల్లన్న విజయం కోసం నిరంతరం కృషి చేసిన తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నేతలకు,భారీ మెజార్టీతో గెలిపించిన పట్టభద్రులకు,తనతో పాటు తుంగతుర్తి నియోజకవర్గంలో పర్యటించిన పీర్జాదిగూడ కాంగ్రెస్ నాయకులకు,మల్లన్న విజయంలో తోడ్పాటును అందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని తుంగతుర్తి రవి అన్నారు.



# సొంత ఖర్చులతో ప్రాజెక్ట్ కాలువకు మరమ్మతులు


మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి జూన్ 7 2024 (వాయిస్ టుడే) : మంచిర్యాల జిల్లా భీమిని మండలం బిట్టూరుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రాజెక్టు కాలువ తెగిపోయి పోలాలు నీట మునిగి రైతులు నష్టపోతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్షీనారాయణ, గ్రామ నాయకులు కన్నెపల్లి ఎంపీపీ సృజననర్సింగరావు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఎంపీపీ తన సొంత ఖర్చులతో ప్రాజెక్ట్ కాలువకు మరమ్మతులు చేయించడం జరిగింది. గ్రామ రైతులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## సినిమా వాయిస్




# 'మట్కా' సన్నాహాలు..

వరుణ్ తేజ్ నటిస్తున్న తొలి పాన్ ఇండియా సినిమా 'మట్కా'. కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయిక. నవీన్ చంద్ర, కిశోర్, రవీంద్ర విజయ్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా కొత్త షెడ్యూల్ ఈ నెల 19నుంచి ప్రారంభం కానుంది. ఈ విషయాన్ని చిత్ర వర్గాలు శు క్రవారం ప్రకటించాయి. దీనికోసం రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ సెట్‌ను నిర్మిస్తోంది చిత్ర బృందం. ఆ సెట్‌లోనే వరుణ్‌పై యాక్షన్‌తో పాటు కొన్ని కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. 1958-1982 మధ్య కాలంలో దేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేసిన ఒక వాస్తవ సంఘటనను ఆధారం చేసుకొని అల్లుకున్న కథ ఇది. వైజాగ్ నేపథ్యంగా సాగే ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో వరుణ్ నాలుగు భిన్న గెటప్పుల్లో కనిపించనున్నారు. ఇప్పటికే సగ భాగానికి పైగా చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి జి.వి.ప్రకాష్ కుమార్ సంగీతమందిస్తున్నారు. ఎ.కిశోర్ కుమార్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.





# యుద్ధ భూమిలో అశ్వత్థామ

ప్రభాస్ – నాగ్ అశ్విన్ కలయికలో రూపొందిన బహుభాషా చిత్రం 'కల్కి 2898 ఎ.డి' విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే ప్రచార పర్వాన్ని పరుగులు పెట్టిస్తోంది చిత్ర బృందం. ఇందులో భాగంగా శుక్రవారం ఈ సినిమా నుంచి అశ్వత్థామగా అమితాబ్ బచ్చన్ కొత్త లుక్ విడుదల చేశారు. అందులో ఆయన నుదుటిపై ఓ దివ్య రత్నాన్ని ధరించి.. చేతిలో ఓ అస్త్రం పట్టుకుని యుద్ధ భూమిలో నిల్చొని కనిపించారు. ఆయన చుట్టూ కొందరు వ్యక్తులు నేలపై పడి ఉండగా.. తన వెనుక ఓ చిత్రమైన భారీ వాహనం ఆగి ఉండటం ఆసక్తికరంగా ఉంది. వినూత్నమైన సైన్స్ ఫిక్షన్ కథతో ముస్తాబైన ఈ చిత్రం ఈ నెల 27న థియేటర్లలోకి రానుండగా.. ఈ నెల 10న ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. ఇందులో దీపిక పదుకొణె, కమల్‌హాసన్, దిశా పటానీ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. సంతోష్ నారాయణన్ సంగీతమందించారు.

# ఆమె ఓ కదిలే కవిత్వం



ఆమె నడవడిక, మాటలు, ఆలోచనలు, పనులు... అన్నింటిలోనూ స్వచ్ఛతే! అందుకు తగ్గట్టే పేరు కూడా. ..శుద్ధి అయోధ్య. ఒక్క మాటలో చెప్పాలంటే ఆమె చలనం ఉన్న ఓ కవిత్వం లాంటిది. ఆమె జీవితంలో 19 నుంచి 27 ఏళ్ల వరకూ సాగిన ప్రయాణం నేపథ్యంలో రూపొందుతున్న చిత్రమే... '8 వసంతాలు'. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై రూపొందుతున్న చిత్రమిది. ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహిస్తున్నారు. అనంతిక సనిల్ కుమార్ ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమాలోని ప్రధాన పాత్రధారి అనంతిక లుక్‌ని శుక్రవారం విడుదల చేశారు. శుద్ధి అయోధ్య పేరుతో ఆమె తెరపై కనిపించనున్నారు. "సున్నితమైన భావాలున్న ఓ కూతురు, ఓ స్నేహితురాలు, ఓ రచయిత, అంతకంటే కూడా మానవతా విలువలున్న వ్యక్తిగా.. ఇలా పలు పాత్రలు పోషించిన ఓ యువతి, తన ఎనిమిదేళ్ల జీవితంలో కలిసిన వ్యక్తులు, ప్రదేశాలు, అనుభూతి చెందిన భావోద్వేగాల చుట్టూ సాగే కథే ఈ చిత్రం. అగ్ర తారలతో భారీ సినిమాలే కాకుండా, ఇలాంటి కథాబలం ఉన్న చిత్రాల్నీ నిర్మిస్తోంది మైత్రీ మూవీ మేకర్స్. ఆ సంస్థలో ఇది గుర్తుండిపోయే చిత్రమవుతుంది. 'మ్యాడ్' సినిమాతో ఆకట్టుకున్న అనంతిక ఇందులో శుద్ధి అయోధ్య పాత్రలో ఒదిగిపోయి నటించారు"ని సినీ వర్గాలు తెలిపాయి. ఈ చిత్రానికి సంగీతం: నరేశ్ కుమారన్, ఛాయాగ్రహణం: విశ్వనాథ్ రెడ్డి, ప్రొడక్షన్ డిజైన్: అరవింద్ మ్యూల్.




# తాత వస్తాడే... అదరగొడతాడే

'భారతీయుడు2' ప్రచార కార్యక్రమాలు ఊపందుకున్నాయి. ఈ చిత్రంలోని 'తాత వస్తాడే... అదరగొట్టి పోతాడే...' అంటూ సాగే పాటని శుక్రవారం విడుదల చేశారు. అనిరుధ్ స్వరకల్పనలోని ఈ పాటకి, కాసర్ల శ్యామ్ సాహిత్యం సమకూర్చారు. అరుణ్ కౌండిన్య ఆలపించారు. కమల్ హాసన్ కథానాయకుడిగా... శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా జులై 12న ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. 1996లో ప్రేక్షకుల ముందుకొచ్చిన 'భారతీయుడు' సినిమాకి కొనసాగింపుగా రూపొందుతున్న చిత్రమిది. రకుల్‌ప్రీత్ సింగ్, సిద్ధార్థ్, ప్రియా భవానీ శంకర్ కీలక పాత్రలు పోషించారు. లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ నిర్మిస్తున్నారు.

# కన్నప్ప.. టీజర్ వచ్చేస్తోంది

'కన్నప్ప'గా ప్రేక్షకుల్ని పలకరించనున్నారు మంచు విష్ణు. ఆయన టైటిల్ పాత్ర పోషిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని ముఖేష్ కుమార్ సింగ్ తెరకెక్కిస్తున్నారు. మోహన్‌బాబు నిర్మాత. ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్, కాజల్ తదితరులు అతిథి పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్ర టీజర్‌ను ఇటీవలే కేన్స్ చిత్రోత్సవాల్లో ప్రదర్శించిన సంగతి తెలిసిందే. ఇప్పుడీ టీజర్‌ను ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ విషయాన్ని విష్ణు శుక్రవారం ప్రకటిస్తూ కొత్త పోస్టర్ పంచుకున్నారు. "ఈ చిత్రానికి నా గుండెల్లో ప్రత్యేక స్థానం ఉంది. ఇక ఈ కన్నప్ప ప్రపంచంలోకి మిమ్మల్ని ఆహ్వానించకుండా ఉండలేను. జూన్ 14న టీజర్‌ని విడుదల చేస్తున్నాం. ఈ విషయాన్ని మీతో పంచుకుంటున్నందుకు ఎంతో థ్రిల్లింగ్‌గా ఉంది" అని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు మంచు విష్ణు. ప్రస్తుతం ఈ సినిమా ముగింపు దశలో ఉంది.



# అతనే పర్‌ఫెక్ట్‌మ్యాన్ !

ఈ ఏడాది మార్చిలో చిరకాల స్నేహితుడు మాథిస్‌బోను పెళ్లాడింది పంజాబీ భామ తాప్సీ. కొద్దిమంది కుటుంబ సన్నిహితుల సమక్షంలో రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లో వారి వివాహం జరిగింది. తన పెళ్లి గురించి ఇప్పటివరకు ఎలాంటి విశేషాలను పంచుకోలేదు తాప్సీ. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో వివాహంతో పాటు తన భర్త మాథిస్‌బో గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. కాలేజీ రోజుల నుంచి తాను కొంతమంది అబ్బాయిలతో డేటింగ్ చేశానని, అయితే మాథిస్‌బోలో తాను పర్‌ఫెక్ట్‌మ్యాన్‌ను చూశానని తాప్సీ పేర్కొంది. 'మాది ఒక్కరోజులో చిగురించిన ప్రేమకాదు. ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి చాలా సమయం పట్టింది. మాథిస్‌తో చేసిన ప్రయాణంలో నేను చాలా సెక్యూర్డ్‌గా ఫీలయ్యాను. అతను బ్యాడ్మింటన్ ప్లేయర్ కాబట్టి ఎప్పుడూ పాజిటివ్ ధృక్పథంతో కనిపించేవాడు. సవాళ్లను స్వీకరించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండే మనస్తత్వం అతనిది. ఈ లక్షణాలు నచ్చే అతన్ని పెళ్లాడాను' అని తాప్సీ చెప్పుకొచ్చింది. భిన్న దేశాలకు చెందిన ఇద్దరి మధ్య సాంస్కృతికంగా భేదాలు ఉన్నప్పటికీ..మాథిస్‌కు భారతీయ సంప్రదాయాలపై మంచి అవగాహన ఉందని తాప్సీ పేర్కొంది.

